بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

బదర్ వార పత్రిక Weekly BADAR Qadian Telugu

సంపుటి 6 సంచిక 07

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

18 ఫిబ్రవరి 2021, 05 రజబ్ 1442 హి.ఖ, 18 తబ్లీఘ్ 1400 హి.శ.


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ۔

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

اِنۡ تُبۡدُوۡا خَیۡرًا اَوۡ تُخۡفُوۡہُ اَوۡ تَعۡفُوۡا عَنۡ سُوۡٓءٍ فَاِنَّ اللّٰہَ کَانَ عَفُوًّا قَدِیۡرًا ○

అనువాదం: మీరు ఒక మంచి పనిని చేసి ప్రకటించినను, దాచినను, ఒక అపరాధమును క్షమించినను అల్లాహ్ నిశ్చయముగా ప్రక్షాళనము చేయువాడు, సర్వ శక్తి మంతుడు. (నిసా: 150).

**అల్లాహ్ తాలా నాకు నాలుగు రకాల నిదర్శనాలను ఇచ్చాడు అని నేను అనేక సందర్భాలలో తెలిపాను. ఆ విషయాన్ని నేను ఎంతో విశ్వాసంతో అనేక సార్లు లిఖిత పూర్వకముగా, ప్రచురణ పూర్వకముగా కూడ తెలియజేశాను. ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

రెండవ నిదర్శనం: దుఆల ఆమోదం: నేను అరబి భాషలో రచనలు చేస్తున్నప్పుడు ఏ స్థాయిలో నా దుఆలు ఆమోదం పొందాయి అనే విషయాన్ని స్వీయానుభూతిని పొందాను. ఒక్కొక్క అక్షరానికి దుఆ చేశాను. ఈ విషయంలో నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను మినహాయిస్తున్నాను. (ఎందుకనగా వారి శిష్యరికం, వారి అనుగ్రహం వలనే నాకు ఇవన్నియు లభించాయి) అందుకే నేను తెల్పునదేమనగా నా దుఆలు ఆమోదించబడినట్లుగా మరెవరి దుఆలు ఆమోదించబడలేదు. అవి పది వేలా? లేకా రెండు లక్షలా? లేకా ఇంత సంఖ్యలో అని నేను ఖచ్చితముగా చెప్పలేను. కొన్ని ఆమోదితమైన నిదర్శనాలకు ఒక ప్రపంచమే సాక్ష్యముగా నిలిచింది.

మూడవ నిదర్శనం: భవిష్యవాణులు. అనగా భవిష్యత్తులో జరుగబోవు సంఘటలను గూర్చి తెలియజేయడం. ఒక విధముగా చూసినచో జాతకాలు చూసేవారు, సిద్ధాంతులు, సంఖ్యా శాస్త్ర పండితులు కూడ ఊహాజనికముగా అంచనా పూర్వకముగా కొన్ని విషయాలను తెల్పుతుంటారు. వాటిలో కొన్ని విషయాలైన పూర్తి అవుతుంటాయి. అదే విధముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో కూడ సంఖ్యా శాస్త్ర పండితులు ఉన్నట్లు, వారి భవిష్య విషయాలను తెలిపేవారని మనకు చరిత్ర చెబుతుంది. ఈ క్రమంలోనే సతీహ్ అనే ఒక జాతకుడు ఉండేవాడు. కాని అలాంటి వారి అంచనాలు, ఊహాజనికాలతో కూడిన భవిష్యవాణులకు దైవాంశసంభోదితులు, అవతార పురుషుల భవిష్యవాణులలో వ్యత్యాసం ఉంటుంది. దైవాంశసంభోదితుల భవిష్యవాణులలో దైవత్వపు శక్తి, దేవుని భయం ఉంటాయి. కావున ఈ విషయాన్నే పవిత్ర ఖుర్ఆన్ ఈ విధముగా తెల్పింది : ఫలా యుజ్‌హిరు అలా ఘైబిహి అహదన్ ఇల్లా మనిర్తజా మిన్ రసూలిన్ (జిన్ :27-28) ఇక్కడ తెలియపర్చడం అనే పదాన్నే ఉచ్చరించినప్పటికి ఈ పదంలో ఒక వైభవము, ఒక శక్తి కనిపిస్తుంది.

నాలుగవ నిదర్శనం: పవిత్ర ఖుర్ఆన్ యొక్క సూక్ష్మభావాజాలంలు, ఆంతర్యములను అనుగ్రహించడం జరిగింది. ఎందుకనగా పరిశుద్ధీకరించబడిన వ్యక్తికి గాకుండా మరెవరిపై కూడ ఖుర్ఆన్ యొక్క వాస్తవికత బహిర్గతం కాదు. అందుకే లా యమస్సుహు ఇల్లల్ ముతహ్హరూన్ (వాఖిఅ:80). నా వ్యతిరేకులు కూడ ఒక అధ్యాయాన్ని విశ్లేషించాలని, నేను కూడ ఒక అధ్యాయాన్ని విశ్లేషిస్తానని నేను ఎన్నో సార్లు నా వ్యతిరేకులకు పిలుపునిచ్చాను. పోటికి ఆహ్వానించాను. కాని ఎవరు కూడ ముందుకు రాలేదు. ముహమ్మద్ హుస్సేన్ వంటి వారు నాకు అరబి పదాలే సరిగా రావని మాట్లాడేవారు. కాని నేను అరబి పుస్తకాలను రచించి వారిని పోటికి పిలుపు నిచ్చినప్పుడు అర్థం పర్థం లేని వాక్యలు చేస్తూవారి అరబి ప్రామాణరహితముగా ఉన్నదని సాకులు చూపి తప్పుకున్నారు. అంతేగాని వారు ఒక పేజి కూడ అరబిలో వ్రాసి ప్రామాణిక అరబి భాష ఇలా ఉంటుందని ఒక్కరు కూడ చూపలేదు.

మొత్తానికి ఈ నాలుగు నిదర్శనాలు ప్రత్యేకించి నా సత్యత కోసం నాకు అనుగ్రహించబడ్డాయి.

(మల్పూజాత్ సంపుటి 1, పుట 252).

## మనస్సును సంస్కరించుకోకుండా ఆచరించు విశ్వాసరహిత ఆచరణలు వ్యర్థమైనవే.

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇన్నల్లజీన ఆమనూ వ అమిలూ స్వాలిహాతి యహదిహిం రబ్బుహుం బి ఈమానిహిం (యూనూస్: 10)ను విశ్లేషిస్తూ ఈ విధముగా తెలిపారు:

ఈ సూక్తిలో అల్లాహ్ తాలా విశ్వాసం కారణంగానే సరైన మార్గదర్శకం లభిస్తుందని తెలిపాడు. మనస్సును సంస్కరించుకోకుండా ఆచరించు విశ్వాసరహిత ఆచరణలు వ్యర్థమైనవే.దొంగతనం చేయాలనే గట్టి సంకల్పాన్ని కల్గి యున్న ఒక వ్యక్తికి, దొంగతనానికి అవకాశం లభించినంత మాత్రమున అతడు మంచివాడు అని అనిపించుకోడు. అదే విధముగా మనస్సులో విగ్రహారాధనభావాలు ఉన్న వ్యక్తి బాహ్యముగా విగ్రహాల ముందు సాష్టాంగం చేయనంత మాత్రమున అతడు గొప్ప దైవారాధకుడు కాజాలడు. ఇస్లాం ఆచరణలపై ప్రత్యేక శ్రద్ధ చూపదని, కేవలం విశ్వాసంపైనే ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని కొంత మంది మూర్ఖులు భావిస్తుంటారు. కాని అది వాస్తవం కాదు. ఇస్లాం ధర్మము ఆచరణలతో పాటు మనస్సును తప్పకుండా పవిత్రం చేసుకొమ్మని పదే పదే చూసిస్తుంది. ఒకవేళ మనస్సు పవిత్ర రహితముగా ఉండి, ఆచరణలకు అనుగుణముగా లేనిచో అట్టి విశ్వాసం ఎలాంటి ప్రయోజనాన్ని చేకూర్చదు. నిజమైన పవిత్రత మనస్సుకు మరియు ఆలోచనలకు చెందిన పవిత్రతే. ఏ వివేకవంతుడు ఈ వాస్తవాన్ని తిరస్కరించలేడు. మనస్సు పవిత్రమైనప్పుడు ఆచరణలు అందుకు అనుగుణముగా లేకపోవడమనేది అసాధ్యం. (తదుపరి సంచికలో)

## ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలు

**ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి వివిధ కథనములు:**

(1075) హజ్రత్ ఇబ్నే ఉమర్ రజియల్లాహు అనుహు ఇలా ఉల్లేఖించారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మాకు అధ్యాయములను చదువి వినిపించేవారు, ఒకవేళ వాటిలో సజ్దా ఉన్నచో హుజూర్ (స) సజ్దా చేసేవారు, హుజూర్ (స) తో పాటు మేము కూడ సజ్దా చేసేవారము. ఫలితముగా మా నొసలును నేలపై వాల్చాడానికి మాకు చోటే దక్కేది కాదు.

(1076) హజ్రత్ జైద్ బిన్ సాబిత్ రజియల్లాహు అన్హు ఇలా ఉల్లేఖించారు: వారే స్వయముగా ఈ విధముగా తెలిపారు: నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముందు నజమ్ అధ్యాయమును పఠించాను, కాని హుజూర్ (స) ఆ సమయంలో సజ్దా చేయలేదు.

(1077) హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ అన్హు జుమా రోజున మెంబర్‌పై నిలబడి అన్నహల్ అధ్యాయమును పఠించారు, ఆ తరుణంలో సజ్దాకు చెందిన సూక్తులు వచ్చినప్పుడు వారు రజి మెంబర్‌పై నుండి క్రింది దిగి సజ్దా చేశారు. ప్రజలు కూడ సజ్దా చేశారు. తదుపరి జుమా రోజున కూడ హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ అన్హు మరల నహల్ అధ్యాయమునే పఠించారు. అలా వారు రజి సజ్దా సూక్తి వరకు చేరుకోని ఇలా అన్నారు: ప్రజలారా! మనం సజ్దా సూక్తులను పఠిస్తున్నాము, కావున సజ్దా చేసిన వారు మంచివారు, ఒకవేళ ఎవరైన సజ్దా చేయకున్నచో వారిపై ఎలాంటి పాపాము లేదు. ఆపై హజ్రత్ ఉమర్ రజి సజ్దా చేయలేదు. నాఫిఅ హజ్రత్ ఉమర్ రజిను ఆధారము చేసుకొని ఈ విషయాన్ని అధికముగా చెప్పారు. అనగా అల్లాహ్ తాలా సజ్దా తిలావత్‌ను మనపై విధి, గావించబడలేదు. ఆం ఒకవేళ మనం కోరుకున్నచో. (సజ్దా చేసుకోవచ్చును).

(సహి బుఖారి, సంపుటి 2, కితాబుల్ సుజూదుల్ ఖుర్ఆన్, ప్రచురణ ఖాదియాన్ 2006).


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

لَا اِلٰہَ اِلَّا اللّٰہُ مُحَمَّدٌ رَّسُوْلُ اللّٰہِ

(గత సంచిక తరువాత).

4) మరి కొందరు ఏకముగా దేవదూతలను పనికిమాలిన ప్రాణులుగా భావించుచుండిరి. అంతేగాకా గొప్ప గొప్ప చక్రవర్తులు తమతో పాటు కొందరిని వెంట పెట్టుకున్నట్లే, దేవుడు కూడ దేవదూతలను వెంట పెట్టుకున్నాడని కథలు చెప్పుకునేవారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారి కథనాలను ఖండిస్తూ, ఈ ప్రపంచ వ్యవస్థలన్నియు వారి ఆధీనంలో నడుస్తున్నాయని, అంతేగాకా, వారు తమ కర్తవ్యముగా మానవుని హృదయాలలో సత్కార్యములు చేయు కోరికలను కల్గించెదరని, మరియు మానవుడు వారితో అనుబంధమును కొనసాగించినచో వారి ఆధ్యాత్మిక విజ్ఞానం వృద్ధి చెందునని తెలుపడమైనది.

**ప్రవక్తలను గూర్చిన తప్పుడు కథనాలను కూడ వారు దూరం చేసిరి**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చేసిన 6వ కార్యము ప్రవక్తలను గూర్చిన తప్పుడు కథనాలను దూరం చేయడం.

1). ప్రవక్తలను గూర్చిన మొదటి తప్పుడు భావం ఏమిటనగా, సున్నీ ముస్లింలు దైవజనులను, సూఫీలను, వారికి సంబంధించిన కొన్ని వర్గాల వారిని తప్ప మిగిలిన వారిని అనగా ప్రవక్తలను అగౌరవంగా తలచుకునేవారు. కొందరు అనుమానంను మాత్రమే వ్యక్త పర్చేవారు, కానీ కొందరు తెలిసి కూడ ప్రవక్తలు పాపములు చేసినారని ప్రచారం చేసేవారు, అలా ప్రచారం చేయడంను కూడ వారు పాపంగా భావించేవారు కాదు. హజ్రత్ ఇబ్రహీం అలైహిస్సలాంను గూర్చి మూడు చోట్ల అబద్ధం ఆడినట్లు ప్రచారం చేసేవారు. హజ్రత్ యూసుఫ్ అలైహిస్సలాం దొంగతనం చేసినాడని సగర్వంగా తెలుపుకునేవారు. హజ్రత్ ఇల్యాస్ అలైహిస్సలాం దేవునితో కోపగించు కున్నట్లు ప్రచారం చేసేవారు. దావూద్ అలైహిస్సలాం ను గూర్చి వారు మరొకరి భార్యపై వ్యామోహం పడినట్లు , ఆమెను సొంతం చేసుకొనుటకు ఆమె భర్తను యుద్ధానికి పంపి యుద్ధములో మరణించుటకు కారణమైనట్లు అతి దారుణంగా తెలుపేవారు. వారి ఈ జబ్బు కేవలం పూర్వపు ప్రవక్తల వరకే పరిమితం గాకుండా మన ప్రవక్త, ఆధమ్ సంతానానికే కారకుడు, హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారిపై కూడ ఆరోపణలు చేయడం ప్రారంభించిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆ ఆలోచనలన్నియు, కథనాలన్నియు వాస్తవం కాదని, అందుకు తగిన ఆధారాలు లేవని, ప్రవక్తలు తప్పిదాలు చేయరని నిరూపించడం జరిగినది.

2), ప్రవక్తలను గూర్చిన రెండవ తప్పుడు కథనం ఏమిటనగా, ప్రవక్తలు కావాలని తప్పిదాలు చేయరు. ఆశ్చర్యకరమైన అంశం ఏమిటనగా ఒకవైపు ప్రవక్తలు పాపులని ప్రచారం చేస్తూనే మరోవైపు ప్రవక్తలు కావాలని తప్పిదాలు చేయరు అని మరో అభిప్రాయమును కల్గి యుండడం. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ అంశంను విజ్ఞాన అంశంగా పేర్కొనడం జరిగినది. అంతేగాకా ప్రవక్తలతో అప్పుడప్పుడు పొరపాట్లు జరగాలని కూడ వారు నిశ్చయముగా తెల్పిరి, ఎందుకనగా ఆ తప్పిదాల వలన వారిపై అవతరించే సువార్త వాణి వారు స్వయముగా ఏర్పాటు చేసినది కాదు, అల్లాహ్ తాలా నుండి అవతరించబడినదని ప్రజలకు తెలియును.

మరో విషయం ఏమిటనగా ప్రవక్తల నుండి తప్పిదాలు జరగవు, అల్లాహ్ తాలాయే వారి నుండి కావాలని తప్పిదాలు జరిపిస్తాడు. ఫలితముగా ప్రవక్త యొక్క స్థాయి పెరుగును. అందుకు ఉదా॥ హజ్రత్ ఇబ్రహీం అలైహిస్సలాం యొక్క స్వప్నం. వారి అలైహిస్సలాం కి తన కుమారుడిని వదించుచున్నట్లు స్వప్నంలో చూపినప్పుడు దాని అర్థం తన కుమారుడిని నిజముగా వదించడం కాదు. ఒకవేళ కుమారుడిని వదించుటయే అసలు అర్థమైనచో, కుమారుడిని వదించుచున్నప్పుడు అల్లాహ్‌తాలా మరల ఎందుకు నివారించెను.

3). మూడవ తప్పిదము ఏమనగా, ప్రవక్తలు ప్రళయకాలంన చేయు సిఫార్స్ గూర్చి, ఇవి రెండు భాగాలు. మొదటి భాగము, మనము ఏమి చేసినను తప్పులేదు. మన తప్పులన్నింటిని గూర్చి ప్రవక్తలు సిఫార్స్ చేసినప్పుడు అల్లాహ్ తాలా వాటినన్నింటిని మన్నించివేయును. పాప విముక్తులను చేసి మోక్షమును ప్రసాదించును అనే అభిప్రాయమును కల్గి యున్నారు. ఈ విషయంపైనే ఒక కవి ఇలా తెలుపెను.

**ముస్తహిఖ్-ఏ- షిఫాఅత్ గునాః గారాః అంద్**

అనగా షిఫాఅత్ చేయబడుటకు అసలైన అర్హులు పాపత్ములు మాత్రమే.

రెండవ భాగము: మరి కొందరు పై వారికి భిన్నమైన అభిప్రాయమును కల్గి యున్నారు. అనగా సిఫార్స్ చేయుంచుకోవడం కూడ ఒక విధమైన అన్యారాధనయేనని, ఇలా సిఫార్స్ చేయించుకునే వారంటే అల్లాహ్‌తాలా ఇష్టపడదని భావిస్తుంటారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ రెండు సిద్ధాంతాలను రద్దు చేసిరి. అంతేగాకా సిఫార్స్ యొక్క వాస్తవికతను వారు ఈ విధముగా వివరించిరి. సిఫార్స్ అనునది ఒక ప్రత్యేక సమయంలో మాత్రమే చేయబడుతుంది. అది కూడ అల్లాహ్ తాలా ఆదేశాను సారమే చేయబడుతుంది. అందుకే సిఫార్స్ చేయబడుననే అభిమతంపైనే నమ్మకం పెంచుకొని తప్పులు చేయడం సరికాదు. మానవుడు తన శక్తి సామర్థ్యములతో పూర్తిగా ప్రయత్నం చేసినా కూడ విముక్తిని పొందలేని సమయంలో అల్లాహ్ తాలా సిఫార్స్ చేయమని ప్రవక్తలను ఆదేశించును. మానవుడు కూడ సిఫార్స్ చేయబడుటకు కూడ అర్హతను సాధించుకోవాలి, అంతేగాని ఆ అర్హతను కోల్పోకూడదు. ఎందుకనగా షఫి అనగా జంట అని అర్థం. కావున ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తో అనుబంధమును ఏర్పర్చుకోనంత వరకు సిఫార్స్ ద్వారా క్షమించబడలేము. సిఫార్స్‌ను విగ్రహారధన తో సమానంగా భావించేవారిని గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విధముగా తెల్పిరి: ఒకవేళ అధికారికముగా సిఫార్స్ చేసినచో, అనగా ఒక వేళ సిఫార్స్ మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారే స్వయముగా చేసినచో అది అన్యారాధనగా భావించబడును. కాని ఇక్కడ అతని ఆదేశాను సారమే సిఫార్స్ చేయబడునని అల్లాహ్ తాలా స్వయముగా తెలుపుచున్నాడు. అనగా మేము స్వయముగా అనుమతినిచ్చి ప్రవక్తల నుండి ఈ పనిని చేయించెదము. అప్పుడు ప్రవక్త సిఫార్స్ చేయును. ఈ చర్య అన్యారాధాన క్రిందికి ఏ మాత్రం రాదు. ఇందులో దేవునితో సమానమైన భావన రాదు, అతని గుణాలు ఇతరుల నుండి కనుమరుగు కావు.

4). ప్రవక్తలను గూర్చి మరో తప్పుడు అభిప్రాయము ఏమిటనగా, ప్రత్యేకించి ముస్లింలు ఏసు క్రీస్తు ప్రవక్తను గూర్చి భిన్నాభిప్రాయాలు కల్గియున్నారు. ఏసు క్రీస్తు జీవితమంతయు తప్పిదాలతో నిండి యుండున్నట్లుగా చేసారు. ప్రజలు కూడ వారిని గూర్చి అపోహలలో మునిగి యున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వాటినన్నింటిని దూరం చేసిరి.

అన్నింటికన్న ముందు ఏసు క్రీస్తు జననంను గూర్చి ప్రథమ ఆరోపణ చేసిరి. ఏసు క్రీస్తు జననం మానవ జననం కన్న అత్యంత ఉన్నతమైనదని ముస్లింలు, ముస్లిమేతరులు అందరు విశ్వసించ సాగారు. అంతేగాకా వారు దేవుని ఆత్మతో జనించారని, దేవుడు అతనితో సంభాషించేవాడని, ఈ విధముగా వారికి సమానముగా మరొకరు లేరని కూడ ప్రజలు నమ్మకాన్ని కల్గియుండేవారు. వారి ఈ ఆలోచనలు అన్యారాధనకు దారులు తెరచినవి. ప్రవక్తలందరిలో దేవుని ఆత్మ ఉంటుందని, అందరితో దేవుడు మాట్లాడుతాడని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తేల్చి చెప్పిరి. అంతేగాకా ఏసుక్రీస్తు అక్రమ సంతానికి చిహ్నామని వాదించే యూదుల నోరు మూయించుటకు అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో వారిని గూర్చి ప్రత్యేకముగా దైవాత్మ గలవాడని, దైవము అతనితో సంభాషించునని తెలుపడమైనదే గాని, వాస్తవానికి ప్రవక్త లందరు దైవాత్మ కలవారని, వారితో దేవుడు సంభాషణలు కొనసాగించాడని కూడ తేల్చి చెప్పటం జరిగినది. పవిత్ర ఖుర్ఆన్‌లో సులైమాన్ ప్రవక్త అవిశ్వాసుడు కాదని పేర్కొనడం జరిగినది. అంత మాత్రమునే సులైమాన్ ప్రవక్త గాకుండా మిగిలిన వారందరు అవిశ్వాసులని దాని అర్థం కాదని కూడ వారు అలైహిస్సలాం నిరూపించిరి. వారు అవిశ్వాసుల కోవకు చెందిన వారని వారిపై ఆరోపణలు చేసినందునే అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్ ద్వారా వారిపై గల ఆరోపణలను ఖండించెను. ఇతర ప్రవక్తలపై ఇలాంటి ఆరోపణలు చేయబడలేదు కావున వారి విశ్వాసంను గూర్చి పవిత్ర ఖుర్ఆన్‌లో చర్చించ బడలేదు. ఖండించ బడలేదు. (సయ్యద్‌నా హజ్రత్ ముస్లే మౌవూద్ (రెండవ ఖలీఫాగారు) రజియల్లాహ్ అనుహూ ఏసు క్రీస్తు గూర్చి ముస్లింలలో, ముస్లిమేతరులలో ఉన్న తప్పిదాలనన్నింటిని విపులంగా చర్చించిరి).

# జుమా ప్రసంగము

హజ్రత్ అలీ రజియల్లాహ్ తాలా అన్‌హు ప్రస్తావన కొనసాగుచున్నది. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు హజ్రత్ అలీ రజి అమరత్వపు ఘటనను గూర్చి ఇలా తెలిపారు: ఇంకా పరిస్థితులు చక్కబడక ముందే ఈ అలజడులన్నింటిని శాశ్వతముగా దూరం చేయడం కోసం వివిధ వర్గాలకు ప్రాతినిథ్యం వహిస్తున్న ప్రముఖులను హతమార్చవలెనని ఖవారిజ్‌లు నిర్ణయించుకున్నారు.

హజ్రత్ అలీరజిను హత్యచేయాలని వెళ్ళిన వ్యక్తి మాత్రం హజ్రత్ అలీ రజి ఉదయం వేళ నమాజ్ సల్పుచుండగా వారిపై దాడి చేసి తీవ్రముగా గాయపర్చాడు. వారిపై దాడి చేస్తూ ఆ వ్యక్తి "ఓ అలీ! నీ ప్రతి మాటను ఆచరించవలెను అని ఆదేశించే హక్కు నీకు లేదు. ఈ హక్కు కేవలం అల్లాహ్‌కు మాత్రమే ఉన్నది." అని పలికాడు.

హజ్రత్ అలీ ఇలా అన్నారు. అతనికి మంచి భోజనం ఏర్పాటు చేయండి. పడుకోవడానికి మెత్తని పరుపు వేయండి. ఒకవేళ నేను ప్రాణాలతో సురక్షితముగా ఉన్నచో ప్రతీకారముగా అతనిని శిక్షించుటకు లేదా క్షమించుటకు నాకు పూర్తి హక్కుగలదు. ఒకవేళ నేను మృతి చెందినచో అతనిని కూడ హత్య చేసి నాతో పాటు సమాధి చేయండి. అతనితో నేను దేవుని సమక్షంలో తగాద పడుతాను అని అన్నారు.

హజ్రత్ అలీ రజియల్లాహు తాలా పై ఒక వ్యక్తి చురకత్తితో దాడి చేశాడు. వారి పొట్టను చీల్చాడు. ఆపై అతడు పట్టుబడ్డాడు. మొత్తానికి వారు ఈ విధముగా వ్రాసారు: వారి పొట్టను చీల్చినాడు. అదే విధముగా వారి తలకు కూడ గాయమైనది. బహుశా అది కూడ నిజమై ఉండవచ్చును లేదా సామేత రంగులో పేర్కొనవచ్చును. మొత్తానికి అధిక కథనాలలో తలకు గాయమైనట్లు పేర్కొనడం జరిగింది. ఆ హంతకుడు పట్టుబడిన తరువాత అనుచరులు మేము అతనిని ఏమి చేయాలి? అని ప్రశ్నించారు. అందుకు హజ్రత్ అలీ ఇమాం హసన్‌ను పిలిపించి, ఆపై ఒకవేళ నేను మరణించినచో నా ప్రాణాలకు బదులుగా అతని ప్రాణాలు తీయండి, ఒకవేళ నేను ప్రాణాలతో ఉన్నచో అతనిని ఏమి అనకూడదు అని వసియ్యత్ చేశారు.

కొందరు మూర్ఖులు, అజ్ఞానులు హజ్రత్ అలీ మృతదేహం మష్‌హదుల్ నజఫ్‌లో ఉన్నదని ప్రచారం చేస్తుంటారు. ఇందుకు వారి వద్ద ఎలాంటి ఆధారం లేదు. వారి ప్రచారంలో ఎలాంటి సత్యం లేదు. వారు ప్రచారం చేస్తున్నచోట ముఘీర బిన్ షుఅబ సమాధి ఉన్నది అని కూడ అంటారు.

తమ స్వార్థము, స్వంత ఉద్దేశముల కొరకు ఎవరికైనా బాధ కలిగించినచో, శత్రుత్వ సమస్యను పెంచుకున్నచో అల్లాహ్ తఆలాను ఆగ్రహానికి గురి చేసే దీనిని మించిన మరొక విషయము ఉన్నదా?.

గత ఒక సంవత్సరం నుండి మనము ఒక అత్యంత ప్రమాదకరమైన మహమ్మారిని ఎదుర్కొంటున్నాము. ప్రపంచములోని ఏ దేశము కూడ ఈ వ్యాధి నుండి తప్పించుకోలేదు. ఒక చోట తక్కువ మరో చోట ఎక్కువ ప్రబలినది. ఈ వ్యాధి అల్లాహ్ తఆలా వైపు, మన హక్కులను, విధులను గుర్తు చేయుటకు వచ్చి వుండవచ్చునని ప్రపంచములోని అధికులు ఆలోచించడం లేదు. ఇలా ఆలోచించుటకు సిద్ధముగా లేరు కూడ.

అల్లాహ్ తఆలా కోపమునకు కారణమగు మనతో సంభవించిన లోపాలు, తప్పుల నుండి అల్లాహ్ తఆలా మనందరిని రక్షించుగాక! వాటి వలన మనము కొన్ని బహుమానములను కోల్పోయాము. అల్లాహ్ తఆలా తమ బహుమానములు, శుభములకు మనందరిని వారసులు చేయు గాక! మనము స్వచ్ఛమైన విశ్వాసులము అగుదుము గాక! ఈ దుఆలకు మనందరిని అనుగ్రహించు గాక!

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 01 జనవరి 2021, (01 సులహ్ 1400 హి.ష) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

హజ్రత్ అలీ రజియల్లాహ్ తాలా అన్‌హు ప్రస్తావన కొనసాగుచున్నది. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు హజ్రత్ అలీ రజి అమరత్వపు ఘటనను గూర్చి ఇలా తెలిపారు: ఇంకా పరిస్థితులు చక్కబడక ముందే ఈ అలజడులన్నింటిని శాశ్వతముగా దూరం చేయడం కోసం వివిధ వర్గాలకు ప్రాతినిథ్యం వహిస్తున్న ప్రముఖులను హతమార్చవలెనని ఖవారిజ్‌లు నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలోనే వారిలో అంత్యంత ధైర్యవంతులైన కొందరు వ్యక్తులలో ఒకరు హజ్రత్ అలీ రజిను, మరొకరు హజ్రత్ ముఆవియా రజిను, ఇంకొకరు అమర్ బిన్ ఆస్‌రజిను ఒకే రోజు, ఒకే సమయంలో హత్య చేయుదుమని ప్రతిజ్ఞ చేసి వారి సమావేశ మందిరం నుండి బయటికి వెళ్ళిపోయారు. హజ్రత్ ముఆవియారజిను హత్య చేయుటకు వెళ్ళిన వ్యక్తి హజ్రత్ ముఆవియా రజిపై దాడి చేశాడు. కాని అతని ఖడ్గం గురి తప్పినది. ఫలితముగా హజ్రత్ ముఆవియా రజి కేవలం తీవ్రగాయాల పాలైనాడు. అంతేగాకా ఆ వ్యక్తి పట్టుబడ్డాడు, తరువాత హత్యచేయబడ్డాడు. అమర్ బిన్ ఆస్ రజిను హత్య చేయుటకు వెళ్ళిన వ్యక్తి కూడ తన ఉద్దేశమును పూర్తి చేసుకోలేక పోయాడు. అందుకు కారణం వారు తీవ్ర అనారోగ్యానికి గురి కావడం వలన ఆ రోజు నమాజ్ చదువించుటకు రాలేదు. ఆ సమయంలో నమాజ్ చదువించుటకు ముందుకు వచ్చిన వ్యక్తిని అనగా హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజికు బదులుగా నమాజ్ చదువించుతున్న మరోక వ్యక్తిని ఇతడు హత్య చేశాడు. కాని ఈ వ్యక్తి కూడ పట్టుబడ్డాడు, తరువాత కాలంలో హత్య చేయబడ్డాడు. కాని హజ్రత్ అలీరజిను హత్యచేయాలని వెళ్ళిన వ్యక్తి మాత్రం హజ్రత్ అలీ రజి ఉదయం వేళ నమాజ్ సల్పుచుండగా వారిపై దాడి చేసి తీవ్రముగా గాయపర్చాడు. వారిపై దాడి చేస్తూ ఆ వ్యక్తి "ఓ అలీ! నీ ప్రతి మాటను ఆచరించవలెను అని ఆదేశించే హక్కు నీకు లేదు. ఈ హక్కు కేవలం అల్లాహ్‌కు మాత్రమే ఉన్నది." అని పలికాడు.

(అన్వారే ఖిలాఫత్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 3, పుట 202)

హజ్రత్ అలీ రజి అమరత్వంను గూర్చి ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందుగానే భవిష్యవాణి చేశారు. హజ్రత్ ఉబైదుల్లాహ్ ఈ విధముగా ఉల్లేఖించారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అలీని "ఓ అలీ! భూత భవిష్య వర్తమాన కాలములో అందరి కంటే ఎక్కువ దురదుష్టుడు ఎవరో నీకు తెలుసా?"అని అడిగారు. అందుకు వారు అల్లాహ్ మరియు అతని ప్రవక్తయే బాగుగా ఎరుదురు అని సమాధానం ఇచ్చారు. అందుకు హుజూర్ (స) "పూర్వీకులలో అందరి కంటరెక్కువ దురదుష్టుడు హజ్రత్ సాలిహ్ ఒంటె కాళ్ళు కోసినవాడు, ఇక చివరి వారిలో ఓ అలీ! నీన్ను బల్లెముతో పొడ్చువాడే అత్యంత దురదుష్టుడు అని తెల్పుచూ హుజూర్ (స) బల్లెము పోడ్చబడు ప్రదేశాన్ని చూపుతూ సైగా చేశారు.

హజ్రత్ అలీ రజి సేవకురాలు ఉమ్మే జాఫర్ ఈ విధముగా తెలిపారు: నేను హజ్రత్ అలీ చేతులలో నీళ్ళు పోస్తుండగా వారు చేతులు కడ్డునేవారు, ఈ క్రమంలోనే వారు తమ తలను పైకి ఎత్తి, తన గడ్డమును కూడ ముక్కకు తగులునట్లుగా పైకి లేపారు. ఆపై గడ్డాన్ని ఉద్దేశిస్తూ నిన్ను ఏ విధముగా పొగడాలి, నీవు తప్పకుండా రక్తంతో తడిసిపోతావు అని అన్నారు. ఆ తరువాత జుమా రోజున వారు అమరులైనారు.

హజ్రత్ అలీ రజి అమరుడైన ఘటన మరొక చోట ఈ విధముగా లిఖించబడింది. ఇబ్నే హన్ఫియా ఇలా ఉల్లేఖించారు: నేను మరియు హజ్రత్

హసన్ రజి మరియు హజ్రత్ హుస్సేన్ రజిలు స్నానపు గదిలో కూర్చొని ఉన్నాము. మా వద్దకు ఇబ్నే ముల్జమ్ వచ్చాడు. అతడు లోనికి రావడంతోనే హసన్, హుస్సేన్‌లు అతని పట్ల అయిష్టతను చూపారు. ఇలా అనుమతి రహితముగా మా వద్దకు రావడానికి నీకు ఎంతటి ధైర్యం? అని మందలించారు. అందుకు నేను "మీరు అతనితో వాదించకండి. దేవుని ప్రమాణం! ఇతడు ఏ ఉద్దేశంతో ఇక్కడి వచ్చాడో అది ఇంకా భయంకరమైనది" అని వారికి తెలిపాను. హజ్రత్ అలీరజిపై దాడి చేసిన తరువాత అతనిని బంధించి తీసుకవచ్చినప్పుడు ఇతడే ఏ రోజైతే స్నానపుగదిలోకి ప్రవేశించాడో అదే రోజు ఇలాంటి పని ఏదో చేస్తాడని గ్రహించాను అని ఇబ్నే హన్ఫియా మరల తెలిపాడు. అందుకు హజ్రత్ అలీ రజి "ఇతడు ఖైది, కావున ఇతనిని మర్యాదగా చూసుకోండి, ఇతనికి సరైన సౌకర్యములు కల్పించండి. ఒకవేళ నేను ప్రాణాలతో బయటపడినచో అతనిని హత్య చేయుదును లేదా అతనిని క్షమించి వేయుదును. ఒకవేళ నేను మరణించినచో నన్ను హత్య చేసినందుకు మీరు అతనిని కూడ హత్య చేయండి. అంతేగాకా హద్దులు మీరకూడదు, ఎందుకనగా హద్దులు మీరిన వారిని అల్లాహ్ తాలా ఇష్టపడడు" అని తెలిపారు.

హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి స్వతంత్ర బానిస అయినా ఖుసుమ్ ఈ విధముగా ఉల్లేఖించారు: హజ్రత్ అలీ రజి తన పెద్ద కూమారుడికి వసియ్యత్ చేస్తూ ఈ విధముగా లిఖించారు: అతనిని అనగా ఇబ్నే ముల్జమ్ కడుపులో గాని, మర్మాంగాములలో గాని బల్లెముతో పొడవకూడదు. ప్రజలు ఇలా తెలిపారు: ఖవారిజ్‌లు ముగ్గురు వ్యక్తులను నియమించారు. వారిలో ఒకరు అబ్దుర్రహ్మాన్ బిన్ ముల్జమ్ మురాది, ఇతడు హమీర్ వర్గానికి చెందినవాడు, కాని హమీర్ తెగలో పరిగణించబడేవాడు. కిందా వంశానికి చెందిన బనూ జబల్లా మిత్రపక్షానికి చెందినవారు. రెండవ వ్యక్తి బురాక్ బిన్ అబ్దుల్లాహ్ తమీమి, మూడవ వ్యక్తి అమర్ బిన్ బఖైర్ తమీమి. ఈ ముగ్గురు మక్కాలో సమావేశమైనారు. ఆపై ఆ ముగ్గురు వ్యక్తులను అనగా హజ్రత్ అలీ రజి బిన్ అబూ తాలిబ్, హజ్రత్ ముఆవియా రజిబిన్ అబూ సుఫ్యాన్, హజ్రత్ అమర్ రజి బిన్ ఆస్‌ను హత్యచేయుదుమని ప్రమాణం చేస్తూ ప్రణాళికలు రచించుకున్నారు. నేను ముందుగా తెల్పినట్లు ఏర్పాటు చేసుకున్నారు. ఆ ముగ్గురు వ్యక్తుల పేర్లు ఇవి. ప్రారంభములో హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ తెల్పినట్లుగా వీరు ముగ్గురు నుండి ప్రజలకు స్వతంత్రాన్ని కల్పించాలని సంకల్పించుకున్నారు. అబ్దుర్రహ్మాన్ బిన్ ముల్జమ్ అలీ బిన్ అబూ తాలిబ్‌ను హత్య చేయుదునని బాధ్యతను తీసుకున్నాడు. బరక్ ముఆవియాను హత్య చేయుదునని బాధ్యతను తీసుకున్నాడు. అమర్ బిన్ బకీర్ అమర్ బిన్ ఆస్‌ను హత్య చేయుదునని బాధ్యతను తీసుకున్నాడు. ఆ తరువాత వారు తాము ఎంచుకున్న వ్యక్తులను హత్యచేయుటలో వెనకంజ వేయమని, ఈ విషయలంతో ఎంత వరకు తెగించ వలసి వచ్చినను తెంగిచెదమని అవసరమైనచో తమ ప్రాణాలను కూడ అర్పించెదమని వాగ్ధానాలు, ప్రమాణాలు చేసుకున్నారు. ఒకరికోకరు నమ్మకాన్ని కల్పించుకున్నారు. అనగా ఆ ముగ్గురు వ్యక్తులను హత్య చేయుదుము లేదా స్వయముగా హతులమైపోవుదుము గాని వెను దిరిగిరాము అని సంకల్పించుకున్నారు. అందు కొరకు వారు రమజాన్ మాసపు 27వ రాత్రిని ఎంచుకున్నారు. ఆ తరువాత వారిలో ప్రతి ఒక్కరు వారు వారు ఎంచుకున్న వ్యక్తులు అనగా ఎవరినైతే హత్య చేయాలని భావించుఉన్నారో వారు ఉన్నటు వంటి నగరాల వైపు ప్రయాణించారు. అబ్దుర్రహ్మాన్ బిన్ ముల్జమ్ కూఫా వెళ్ళాడు, ఆపై తన ఖవారిజ్ మిత్రులను కలిసాడు. కాని అతడు ఏ ఉద్దేశంతో అక్కడి వచ్చాడో దానిని వారికి తెలియకుండా జాగ్రత పడ్డాడు. ఇతనిని కలిసేందుకు ఖవారిజ్‌లు వచ్చేవారు, ఖవారిజ్ కలిసేందుకు ఇతడు వెళ్ళేవాడు. ఈ క్రమంలోనే అతడు ఒకరోజు తైముర్రిబాబ్ తెగను చూశాడు. ఆ తెగలో ఖితామ్ బిన్త్ షజనా బిన్ అద్ది అనే ఒక అందమైన మహిళ గలదు. హజ్రత్ అలీ నెహ్ర్వాన్ యుద్ధంలో ఆ మహిళ తండ్రిని, సోదరుడిని హతమార్చాడు. ఆ మహిళ ఇబ్నే ముల్జమ్‌కు నచ్చినందున అతడు ఆ మహిళకు వివాహ సందేశంను పంపినాడు. అందుకు ఆ మహిళ నీవు నాతో ఒక వాగ్దానం చేయనంత వరకు నేను నిన్ను వివాహం చేసుకొను అని సమాధానం ఇచ్చింది. అందుకు ఇబ్నే ముల్జమ్ నీవు ఏమి అడిగినా నేను నెరవేర్చుతాను అని అంగీకారం తెలిపాడు. అందుకు ఆ మహిళ మూడు వేలు మరియు అలీ బిన్ అబూ తాలిబ్ హత్య అని కోరింది. అనగా మూడు వేల దిర్హములు మరియు అలీ బిన్ అబూ తాలిబ్ హత్య. అందుకు అతడు దేవుని ప్రమాణం! అలీ బిన్ అబూ తాలిబ్‌ను హత్య చేయుటకే నేను ఈ నగరానికి వచ్చాను, కావున నీవు అడిగినవి నేను తప్పకుండా ఇస్తాను అని తెల్పినాడు. ఆ తరువాత అబ్నే ముల్జమ్ షబీబ్ బిన్ బజ్రత్ షజిఇని కలిసాడు. కలసి తాను వచ్చిన ఉద్దేశమును గూర్చి తెల్పి, తనకు తోడుగా ఉంటూ సహకరించమని కోరినాడు. అందుకు షబీబ్ అతని కోరికను అంగీకరించాడు. ఇబ్నే ముల్జమ్ హజ్రత్ అలీ రజిను ఏ రోజు ఉదయం వేళ హత్య చేయాలని నిశ్చయించుకున్నాడో ఆ రోజు రాత్రి అష్అష్ బిన్ ఖైస్‌తో ఖంది మస్జిద్‌లో మాటు వేసి కబుర్లు చెప్పుకుంటూ గడిపాడు. ఫజర్ సమయానికి ముందు అష్అష్ ఇబ్నే ముల్జమ్‌తో ఉదయం కావస్తుంది వెళ్ళుదాం పదా అని అన్నాడు. అందుకు అబ్దుర్రహ్మాన్ బిన్ ముల్జమ్ మరియు షబీబ్ బిన్ బజ్రత్ అక్కడి నుండి బయలుదేరి తమ ఖడ్గాలను తీసుకొని హజ్రత్ అలీ రజి బయటకు వచ్చు ద్వారం ముందు దాక్కున్నారు. హజ్రత్ హసన్ బిన్ అలీ ఈ విధముగా ఉల్లేఖించారు: నేను ఫజర్ కంటే ముందు వేళలో హజ్రత్ అలీ వద్దకు వచ్చి కూర్చున్నాను. ఆ సమయంలో హజ్రత్ అలీ నాతో ఇలా అన్నారు: రాత్రివేళయంతయు నేను నా కుటుంబీకులను మేల్కొల్పుతూనే ఉన్నాను. అలా కూర్చున్న సమయంలో నాకు నిద్రపట్టింది. ఆ సమయంలో వచ్చిన ఒక స్వప్నంలో నాకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కనిపించారు. హజ్రత్ అలీ రజి మరల ఇలా తెలిపారు. ఓ రసూలుల్లాహ్! నీ సమాజీకులు నాతో చాలా గొడవపడువారుగా, తిక్కతిక్కగా వ్యవహరిస్తున్నారు అని విన్నవించుకున్నాను. అందుకు హుజూర్ (స) వారికి వ్యతిరేకముగా అల్లాహ్ తాలాను సహాయం అందించమని దుఆ చేయుము అని చెప్పారు. అందుకు నేను అల్లాహ్ తాలాతో " ఓ అల్లాహ్! నాకు వారికి బదులు వారికన్న ఉత్తమమైన దానిని ఇవ్వుము, వారికి నా బదులుగా నాకన్న చెడ్డదానిని ఇవ్వుము" అని దుఆ చేశాను. అంతలోనే ఇబ్నే నబాహ్ ముఅజ్జన్ వచ్చి నమాజ్ సమయం అయిందని పిలిచారు. హజ్రత్ హసన్ మరల ఇలా తెలిపారు: నేను హజ్రత్ అలీ చేతిని పట్టుకోగా వారు లేచి నడుస్తూ వెళ్ళారు. ఇబ్నే నబాహ్ అలీ రజికు ముందు, నేను అలీ రజివెనకాల నడుస్తూ వెళుచున్నాము. హజ్రత్ అలీ రజి గుమ్మం నుండి బయటికి వస్తూ ఓ ప్రజలారా! నమాజ్, నమాజ్ అని పిలిచారు. స్వలాత్ స్వలాత్ అని ప్రతిరోజు వారు అలాగే పిలిచేవారు. హజ్రత్ అలీ రజి నమాజ్‌కు వస్తున్నప్పుడు చేతిలో కొరడా ఉండేది, దానితో గుమ్మాన్ని కొట్టి ప్రజలను నమాజ్‌కు మేలుకొల్పేవారు. ఆ సమయంలోనే దాడిచేయుటకు వచ్చి ఆ ఇద్దరు ఎదురుపడ్డారు. ఆ దృశ్యాన్ని కన్నులతో చూసిన వారు "మేము ఖడ్గాల మెరును చూశాము. మరో వ్యక్తి ఓ అలీ! దేవుని ఆదేశాలు ఆచరించాలి కాని నీ ఆదేశాలు కాదు అని అంటు ఉండగా విన్నాము. అంతలోనే మేము మరో ఖడ్గాన్ని చూశాము. అప్పుడు ఇద్దరు కలిసి దాడి చేశారు. అబ్దుర్రహ్మాన్ బిన్ ముల్జమ్ ఖడ్గపు దాడి హజ్రత్ అలీ నొసలుపై నుండి తలపై భాగం వరకు పడింది. మెదడును కూడ చేరుకుంది. కాని షబీబ్ ఖడ్గపు దాడి గుమ్మానికి ఉన్న కర్రపై పడింది. అంతలోనే హజ్రత్ అలీ ఈ వ్యక్తిని పారిపోకుండా చూడండి అని అంటూ ఉండగా మేము విన్నాము. నలువైపుల నుండి ప్రజలు ఏకమై దాడి చేసిన వారిని చుట్టుముట్టారు. ఆ క్రమంలో షబీబ్ తప్పించుకొని పారిపోయాడు గాని అబ్దుర్రహ్మాన్ బిన్ ముల్జమ్ పట్టుబడ్డాడు. అతడిని హజ్రత్ అలీ ముందు ప్రవేశ పెట్టడం జరిగింది. వారితో హజ్రత్ అలీ ఇలా అన్నారు. అతనికి మంచి భోజనం ఏర్పాటు చేయండి. పడుకోవడానిఇ మెత్తని పరుపు వేయండి. ఒకవేళ నేను ప్రాణాలతో సురక్షితముగా ఉన్నచో ప్రతీకారముగా అతనిని శిక్షించుటకు లేదా క్షమించుటకు నాకు పూర్తి హక్కుగలదు. ఒకవేళ నేను మృతి చెందినచో అతనిని కూడ హత్య చేసి నాతో పాటు సమాధి చేయండి. అతనితో నేను దేవుని సమక్షంలో తగాద పడుతాను అని అన్నారు.

(అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 25-27, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990).

అనగా ఈ వ్యవహారం అల్లాహ్‌కు అప్పగించబడును.

హజ్రత్ అలీ రజి మరణ సమయం ఆసన్నమైనప్పుడు వారు వసియ్యత్ చేశారు. వారి వసియ్యత్ ఇలా గలదు:

బిస్మిల్లా హిర్రమ్మా నిర్రహీం. ఇది అలీ బిన్ అబూ తాలిబ్ చేస్తున్న వసియ్యత్. అలీ వసియ్యత్ చేశారు నేను అందుకు సాక్ష్యాన్ని ఇస్తున్నాను. అందుకు నేను సాక్ష్యాన్ని ఇస్తున్నాను. అల్లాహ్ తప్ప మరే ఆరాధ్యదైవం లేదు. అలీ వసియ్యత్ చేశారు, అల్లాహ్ తప్ప మరే ఆరాధ్య దైవం లేదు. అతడు ఒక్కడే అతని ఎవరు సాటి లేరు. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అతని దాసుడు మరియు సందేశహరుడు. వారిని అల్లాహ్ తాలా సత్యమైన ధర్మముతో మార్గదర్శకంతో అవతరింపజేశాడు. సత్యమైన ధర్మముతో అవతరింపజేశాడు. తద్వారా ఆ ధర్మాన్ని ఇతర అన్ని ధర్మాలపై ఆధిక్యతపర్చి చూపును. ఈ సత్యం అన్యారాధులకు చెడుగా అనిపించవచ్చును.

నిశ్చయముగా నా నమాజ్‌లు, నా త్యాగాలు, నీ జీవితం, నామరణం అన్ని సకల లోకాల సంరక్షకుడైన అల్లాహ్‌కే చెందును. అతనికి ఎవరు సాటి లేరు. ఈ విషయాన్ని గూర్చి నన్ను ఆదేశించడమైనది. కావున నేను విధేయుడిని. ఆ తరువాత వారు తమ కుమారుడైన హసన్ ను ఉద్దేశించి ఈ విధముగా వసియ్యత్ చేశారు: ఓ హసన్! నేను నిన్ను, నా కుమారులందరిని, నా కుటుంబసభ్యులందరిని అల్లాహ్ తాలాతో భయపడుతూ జీవితాన్ని గడపని వసియ్యత్ చేస్తున్నాను. అతడే మీ పోషకుడు, అదే విధముగా మీరందరు ఇస్లాం ధర్మములోనే కొనసాగుతూ ఈ ప్రపంచాన్ని వీడవలెనని మీకు వసియ్యత్ చేస్తున్నాను. మీరందరు కలసి అల్లాహ్ త్రాడును పటిష్టముగా పట్టుకోగలరు. పరస్పరం విరోధించుకోకూడదు. ఎందుకనగా నేను అబుల్ ఖాసీం సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా ఇలా విన్నాను. పరస్పర సంబంధాలను కొనసాగించడం వలన రెండు రకాతుల నఫిల్ నమాజ్ సల్పిన మరియు ఉపవాసం పాటించిన పుణ్యం లభిస్తుంది. చాలా ముఖ్యమైన విషయం ఇది చాలా జాగ్రతగా వినాలి. పరస్పర సంబంధాలను కొనసాగించడం వలన రెండు రకాతుల నఫిల్ నమాజ్ సల్పిన మరియు ఉపవాసం పాటించిన పుణ్యం లభిస్తుంది. మీరు మీ బంధువుల మంచి చెడులు చూసుకోగలరు. వారితో మంచిగా వ్యవహరించగలరు. ఫలితముగా అల్లాహ్ తాలా మీ లెక్కలను సులువుగా చేయును. అనాథల విషయంలో అల్లాహ్ తాలాకు భయపడుము. వారు సహాయము చేయమని మిమ్మలను యాచించకుండా చూసుకో గలరు, మీ కన్నులు ముందు వారు చెడిపోకుండా చూసుకోగలరు. పొరుగు వారి విషయంలో కూడ అల్లాహ్‌కు భయపడుము. ఎందుకనగా వారి విషయంలో మీ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వసియ్యత్ చేశారు. హుజూర్ (స) ఎల్లప్పుడు పొరుగువారి హక్కులను గూర్చి ప్రత్యేక శ్రద్ధను కనబర్చే వారు. ఎంతగా శ్రద్ధ చూపేవారనగా పొరుగు వారిని కూడ వారసులుగా చేస్తున్నారా అనే భయం కూడ మాకు కలిగేది. ఖుర్ఆన్ విషయంలో కూడ అల్లాహ్‌కు భయపడుము. ఖుర్ఆన్ విషయంలో ఇతరులు మీపై ఆధిక్యతను ప్రదర్శించకుండా చూసుకోండి. నమాజ్ విషయంలో కూడ అల్లాహ్‌కు భయపడుము. ఎందుకనగా ఇది మీ ధర్మపు మూల స్థంబం. మీ దేవుని గృహము విషయంలో కూడ మీ దేవునికి భయపడుము. జీవితంలో ఎన్నడు కూడ దానిని ఖాళిగా ఉండకుండా చూడుము. ఎందుకనగా ఒకవేళ దానిని ఖాళిగా వదిలి వేసినచో అలాంటి మరో గృహము మీకు ఎక్కడ దొరకదు.దైవ మార్గంలో చేయు జిహాద్ విషయంలో కూడ అల్లాహ్‌కు భయపడుము. అందుకై మీ ప్రాణాలు, ధనమును ఖర్చు చేస్తూ జిహాద్ చేయండి. జకాత్ విషయంలో కూడ అల్లాహ్‌కు భయపడుము. ఎందుకనగా ఇది దేవుని కోపాన్ని చల్లార్చుతుంది. మీ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బాధ్యతల విషయంలో కూడ భయపడుము. మీరు ఒకరిపై మరొకరు దౌర్జన్యం చేసుకోకూడదు. మీ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరుల విషయంలో కూడ దేవునికి భయపడుము. ఎందుకనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వాటిని నెరవేర్చాలని వసియ్యత్ చేశారు. పేదవారు, నిర్భాగ్యులైన వారి విషయంలో కూడ అల్లాహ్‌కు భయపడుము. వారిని నీ జీవనాధరమైన సంపదలో భాగస్వాములను చేయుము. మీరు ఆధీనులై ఉన్నటువంటి వారి విషయంలో కూడ అల్లాహ్ తాలాకు భయపడుము. అనగా ఎవరి బాధ్యతలు మీపై ఉన్నాయో వారి విషయంలో కూడ అల్లాహ్‌కు భయపడుము. నమాజ్‌ను సమయానికి సల్పుము, నమాజ్‌ను సమయానికి సల్పుము. దేవుని ప్రీతిని పొందు విషయంలో ఎవరి అవమానాలను లెక్కచేయకుము. అల్లాహ్ తాలా ప్రీతియే ముఖ్యము. ఇదిచాలా ముఖ్యమైన విషయం. మీకు నష్టం చేకూర్చాలని, నీకు ద్రోహం చేయాలని భావించు వ్యక్తికి భిన్నముగా నీ దేవుడు నీకు చాలును. అల్లాహ్ తాలా ఆదేశించిన విధముగా మీరు ప్రజలకు మంచిని బోధించుము. మంచిని ప్రోత్సహించుము, చెడును అంతంచేయు విధానమును మరువకుము. అలా కానిచో మీలోని చెడ్డవారే మీకు నాయకులుగా ఎన్నుకోబడుతారు. ఇది కూడ చాలా ముఖ్యమైన విషయం. మంచిని ప్రోత్సహించు, చెడును అంతమొందించుము అనగా సత్కార్యములను కొనసాగించుము, దుష్కార్యముల నుండి దూరం ఉండుము. దీనిని ఎల్లప్పుడు అనుసరించుము. ఎన్నడు కూడ దీనిని వీడకుము. ఒకవేళ వీడినచో మీలోని చెడ్డవారు మీ నీయకులవుతారు. ఆ సమయంలో మీరు దుఆలు చేసిన కూడ మీ దుఆలు ఫలించవు. ప్రస్తుతం ముస్లిం దేశాల పరిస్థితులు కూడ ఇలానే ఉన్నాయి. పరస్పరం సత్సంబంధాలు, అనుబంధాలను కొనసాగించుము. మోహమాటం లేకుండా ఒకరు మరొకరికి సహాయం చేసుకోండి. పరస్పరం శత్రుత్వాలను పెంచుకోకండి. మొత్తానికే వదిలి వేయకండి. విభేదాలు సృష్టించకండి. సత్కార్యములలో, సన్మార్గములలో పరస్పరం సహకరించుకోండి. పాపాలలో, దుర్మార్గములలో ఒకరు మరొకరికి సహకరించకండి. దేవుని నిష్టాపరతను ఎంచుకోండి. అల్లాహ్ తాలా చాలా కఠినముగా శిక్షించువాడు. ఓ దేవుని ప్రవక్త యొక్క గౌరవనీయులైన కుటుంబీకులారా! అల్లాహ్ తాలా ఎల్లప్పుడు మిమ్మలను రక్షించుగాకా!, మీ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను మీ ద్వారా ఎల్లప్పుడు స్మరిపంజేయును గాకా!, అనగా మీ ఆధర్యవంతమైన సత్కార్యముల ద్వారా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎల్లప్పుడు సజీవంగా ఉండును గాకా!, నేను మీమ్ములను అల్లాహ్‌కు అప్పగిస్తున్నాను. మీపై సలాంలు మరియు దేవుని కరుణను పంపుచున్నాను.

(తారీఖే తబ్రీ, సంపుటి 3, పుట 158, సనత్ 40, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1987)

అబూ సిన్నాన్ మరల ఇలా ఉల్లేఖించారు: హజ్రత్ అలీ గాయపడి నప్పుడు వారు అలీ రజిను పరామర్శించుటకు వెళ్ళారు. కావున కథకుడు ఈ విధముగా తెల్పుచున్నాడు. ఓ అమీరుల్ మోమినీన్! మీరు ఇలా గాయపడ పోవడాన్ని చూస్తూంటే మాకు చాలా బాధ కల్గుతుంది అని అన్నాను. అందుకు హజ్రత్ అలీ రజి ఈ విధముగా సమాధానం ఇచ్చారు: కాని అల్లాహ్ ప్రమాణం! నాకు నా గాయం విషయంలో ఎలాంటి బాధ లేదు. ఎందుకనగా సత్యవంతులు, సత్యవంతులను బలపర్చు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నీకు ఫలాన ఫలాన చోట గాయాలు అవుతాయి, ఆ తరువాత వారు తమ చేవుల వైపు చూపిస్తూ అక్కడి నుండి రక్తం కారును, ఎంతగా రక్తం కారును అనగా నీ గడ్డం తడిచిపోవును, ఇలాంటి ద్రోహానికి పాల్పడువాడు ఈ సమాజంలోనే అత్యంత దుర్మార్గుడు అనబడును. ఏ విధముగానైతే ఒంటె తోకను, కాళ్ళను కోసి సమూద్ సమాజీకుడు దుర్మార్గుడిగా మారిపోయాడు అని నాకు తెలిపారు.

(అల్ ముస్తద్రిక్ అలా సహీహైయిన్ సంపుటి 3, పుట 327, కితాబ్ మఅరుఫతుస్సహాబ, జికర్ ఇస్లామ్ అమీరుల్ మోమినీన్ అలీ, హదీస్ సంఖ్య 4648, ప్రచురణ దారుల్ ఫికర్ 2002)

మరొ కథనములో ఈ విధముగా గలదు: హంతకుడైన ఇబ్నే ముల్జమ్‌ను గూర్చి హజ్రత్ అలీ ఈ విధముగా తెలిపారు: అతనిని కూర్చోబెట్టుము. ఒకవేళ నేను చనిపోయినచో అతనిని హత్య చేయుము. అంతేగాని అతని చెవులు, ముక్కు వంటివి కోయకండి. ఒకవేళ నేను ప్రాణాలతో ఉన్నచో అతనిని శిక్షించాలా? క్షమించాలా? అనే విషయంలో నేను నిర్ణయం తీసుకుంటాను.

(అల్ ఇస్తియాబ్ సంపుటి 3, పుట 219, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002).

ఈ విషయాన్ని చర్చిస్తూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా ఈ విధముగా తెలిపారు: చరిత్రకారులు ఈ విధముగా పొందు పర్చారు. హజ్రత్ అలీ రజియల్లాహు తాలా పై ఒక వ్యక్తి చురకత్తితో దాడి చేశాడు. వారి పొట్టను చీల్చాడు. ఆపై అతడు పట్టుబడ్డాడు. మొత్తానికి వారు ఈ విధముగా వ్రాసారు: వారి పొట్టను చీల్చినాడు. అదే విధముగా వారి తలకు కూడ గాయమైనది. బహుశా అది కూడ నిజమై ఉండవచ్చును లేదా సామేత రంగులో పేర్కొనవచ్చును. మొత్తానికి అధిక కథనాలలో తలకు గాయమైనట్లు పేర్కొనడం జరిగింది. ఆ హంతకుడు పట్టుబడిన తరువాత అనుచరులు మేము అతనిని ఏమి చేయాలి? అని ప్రశ్నించారు. అందుకు హజ్రత్ అలీ ఇమాం హసన్‌ను పిలిపించి, ఆపై ఒకవేళ నేను మరణించినచో నా ప్రాణాలకు బదులుగా అతని ప్రాణాలు తీయండి, ఒకవేళ నేను ప్రాణాలతో ఉన్నచో అతనిని ఏమి అనకూడదు అని వసియ్యత్ చేశారు.

(ఖుత్బాతే మహ్‌మూద్, సంపుటి 16, పుట 428)

అమర్ జీ ముర్ ఈ విధముగా తెలిపారు: హజ్రత్ అలీరజిపై ఖడ్గముతో దాడిచేసినప్పుడు నేను వారిని పరామర్శించుటకు వెళ్ళాను. ఆ సమయంలో వారు తమ తలను గుడ్డతో చుట్టుకొని ఉన్నారు. అప్పుడు నేను ఓ అమీరుల్ మోమినీన్! మీ తలకు తగిలిన గాయాన్ని చూపించండి అని కోరుకున్నాను. అందుకు వారు గాయముపై నుండి గుడ్డను తీసి ఆ గాయాన్ని నాకు చూపారు. ఇది చిన్న గాయమే కదా! అంతగా బాధపడవలసిన అవసరం లేదు అని నేను వారితో అన్నాను. అందుకు వారు నేను మిమ్మలను వీడి వెళ్ళిపోవుచున్నాను. అందుకు వారి కుమార్తే ఉమ్మే కుల్సూమ్ పరాద వెనక నుండి ఏడ్వసాగింది. హజ్రత్ అలీ వారితో నిశబ్ధంగా ఉండండి. ఒకవేళ నేను చూస్తున్న దృశ్యాలను మీరు చూసినచో ఎన్నడు ఏడ్వరు. అందుకు నేను ఓ అమీరుల్ మోమినీన్! మీరు ఏమి చూస్తున్నారు? అని అడిగాను. అందుకు హజ్రత్ అలీ ఇక్కడ దేవదూతలు ఉన్నారు, అక్కడ ప్రవక్త సమూహం ఉన్నది, ఇక్కడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉన్నారు అని తెలుపసాగారు. అనగా ఒక దృశ్యాన్ని

నేను చూస్తున్నాను. అక్కడ దేవదూతలు, ప్రవక్తలు ఉన్నారు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ అక్కడే ఉన్నారు. ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అలీతో ఇలా అన్నారు: ఓ అలీ! నీవు సంతోషించుము. ఎందుకనగా నీవు వెళ్ళుచున్న చోటు ప్రస్తుతం నీవు ఉన్న చోటు కంటే ఎంతో మేలైనది. మరొక కథనములో ఈ విధముగా గలదు: హజ్రత్ అలీ వసియ్యత్ చేసిన తరువాత ఇలా అన్నారు. మీ అందరికి అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహి వబర్కాతహు. ఆ తరువాత లా ఇలాహ ఇల్లల్లాహు అనే పదాలు కాకుండా మరే విధమైన పదాలు పలుకలేదు. అంతలోనే వారి ఆత్మ వారిని విడిచి వెళ్ళింది. (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతుస్సహాబ లి ఇబ్నే అసీర్ సంపుటి 4, పుట 114-115, జికర్ అలీ బిన్ అబూతాలిబ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2003).

హజ్రత్ అలీ రజి బిన్ అబూ తాలిబ్ మృతి చెందిన తరువాత హజ్రత్ హసన్ బిన్ అలీ మెంబర్‌పై నిలబడి ఇలా అన్నారు: ఓ ప్రజలారా! గతంలో పూర్వీకులు ఎవ్వరు కూడ వారిని స్థాయిని అధిగమించని మరియు రాబోవు కాలంలో మరెవరు కూడ వారి స్థానాన్ని చేరుకోలేని ఒక మహాత్ముడు ఈ రోజు రాత్రి మృతి చెందాడు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని ఏదేని యుద్ధానికి పంపించినచో జిబ్రాయిల్ వారి కుడివైపు, మీకాయిల్ వారి ఎడమవైపు ఉండేవారు. అల్లాహ్ తాలా వారి హస్తముపై విజయం చేకూర్చనంత వరకు వారు తిరిగి వచ్చేవారు కాదు. వారు కేవలం 7 వందల దిర్హములను వారి ఆస్తిగా వదిలి వెళ్ళారు. ఆ ధనముతో వారు బానిసలను కొనుగోలు చేయాలని నిశ్చయించుకున్నారు. ఏ రోజు రాత్రి హజ్రత్ ఈసా అలైహిస్సలాం ఆత్మ దేవుని వద్దకు చేరుకున్నదో ఆ రాత్రియే హజ్రత్ అలీ ఆత్మ వారి శరీరాన్ని వీడింది. అనగా రమజాన్ మాసపు 27వ రాత్రి. మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ అలీ రజి హిజ్రి 40వ సంవత్సరంలోని రమజాన్ మాసపు 17వ రాత్రి హత్యచేయబడ్డారు. 40 హిజ్రిలో వారు అమరులైనారు. వారి ఖిలాఫత్ కాలం నాలుగు సంవత్సరాల ఎనమిది నెలల 15 రోజులు.

(అత్తబ్ఖాతుల్ కుబ్రా లిబ్నే సఅద్, సంపుటి 3, పుట 28, జికర్ అలీ బిన్ అబూ తాలిబ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 1990)(అల్ అసాబ ఫిత్తమీజ్ స్సహాబ లి ఇబ్నే హజర్ ఉస్కాలాని సంపుటి 4, పుట 468, జికర్ అలీ బిన్ అబూ తాలిబ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2005)

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఈ ఘటనను గూర్చి ఈ విధముగా తెలిపారు: అత్తబ్ఖాత్ ఇబ్నే సఅద్ యొక్క మూడవ సంపుటిలో హజ్రత్ అలీ కరముల్లాహ్ వజ్‌హహు మృతి చెందిన ఘటనను గూర్చి హజ్రత్ ఇమాం హసన్ కథనములు ఈ విధముగా పొందుపర్చబడ్డాయి. వారు ఇలా అన్నారు: ఓ ప్రజలారా! ఈ రోజు మరణించిన వ్యక్తి విశిష్టతలను చేరుకున్న వారు గతంలో లేరు, ఇక ముందు రారుకూడ. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని యుద్ధానికి పంపినచో వారి కుడివైపు జబ్రాయిల్, ఎడమవైపు మీకాయిల్ ఉండేవారు. కావున వారు విజయంను సాధించకుండా తిరిగి వచ్చేవారు కాదు. విజయం పొందకుండా వచ్చేవారు కాదు. వారు కేవలం 700ల దిర్హములను తమ ఆస్తిగా వదిలివెళ్ళారు. ఆ ధనముతో వారు బానిసలను కొనుగోలు చేయాలని సంకల్పించుకున్నారు. హజ్రత్ ఈసా అలైహిస్సలాం ఆత్మ ఆకాశం వైపు వెళ్ళిన రాత్రియే వారు మృతి చెందారు. అనగా రమజాన్ మాసపు 27వ రాత్రి.

(దావతుల్ అమీర్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 7, పుట 348)

హజ్రత్ అలీరజికు వారి ఇరువురు కుమారులు మరియు హజ్రత్‌జాఫర్ స్నానం చేయించారు. హజ్రత్ నమాజ్ జనాజ చదువించారు. జనాజ నామజ్‌లో నాలుగు తక్బీర్లు పలికారు. వారి మృతదేహానికి మూడు వస్త్రాలను తొడిగించారు. అందులో వారికి చొక్కా లేకుండెను. సహెరి వేళ వారిని సమాధి చేశారు. హజ్రత్ అలీ వద్ద శుభముగా బద్రపర్చిన ముష్క్ ఉండేది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతదేహానికి చల్లగా మిగిలిన దానిని బద్రపర్చుకున్నారు. ఆ ముష్క్‌ను తన మృతదేహానికి చల్లాలి అని హజ్రత్ అలీ వసియ్యత్ చేశారు.

వారి రజి వయస్సు విషయంలో విభేదాలు గలవు. కొందరి దృష్టిలో వారి వయస్సు 51 సంవత్సరాలు కాగా, మరి కొందరి దృష్టిలో వారి వయస్సు 52 సంవత్సరాలు అని, ఇంకా కొందరి దృష్టిలో 65 సంవత్సరాలు కాగా, మరి కొందరి దృష్టిలో వారి వయస్సు 63 సంవత్సరాలుగా పేర్కొనడం జరిగింది. కాని అధికులు మాత్రం వారి వయస్సు 63 సంవత్సరాలు అనియే పేర్కొన్నారు.

(ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతుస్సహాబ లి ఇబ్నే అసీర్ సంపుటి 4, పుట 115, జికర్ అలీ బిన్ అబూ తాలిబ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2003).

హజ్రత్ అలీ రజి సమాధి ఎక్కడ ఉన్నది? అనే విషయంలోకూడ ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ అంశంను గూర్చి చారిత్రక పుస్తకాలలో అనేక కథనాలు మనకు లభిస్తుంటాయి. అవి ఇలా గలవు: హజ్రత్ అలీరజిను రాత్రివేళలో కూఫాలో సమాధి చేశారు. వారి సమాధిని గోప్యముగా ఉంచడం జరిగింది. హజ్రత్ అలీ రజిను కూఫాకు చెందిన జామిఅ మస్జిద్‌లో సమాధి చేశారు. హజ్రత్ ఇమాం హసన్ మరియు హజ్రత్ ఇమాం హుస్సైన్ రజియల్లాహు అన్‌హుమాలు హజ్రత్ అలీ రజి మృతదేహాన్ని మదీనాకు పంపించారు. హజ్రత్ ఫాతిమా రజి సమాధి ప్రక్కన వారిని సమాధి చేశారు. మరొక కథనము ఈ విధముగా గలదు: వారు ఇరువురు హజ్రత్ అలీ మృతదేహాన్ని ఒక ఇనుప పెట్టెలో పెట్టి ఒంటెపై బంధించగా ఆ ఒంటె తప్పిపోయింది. ఆ ఒంటెను తే తెగవారు పట్టుకున్నారు. ఆ ఇనుప పెట్టెలో ఉన్నది ధనముగా భావించి దానిని తెరిచి చూడగా అందులో మృతదేహం కనిపించినది. వారు ఆ మృత దేహాన్ని గుర్తించలేక పోయారు, కావున వారు ఆ మృతదేహాన్ని మరల పెట్టెలోనే పెట్టి పెట్టెతో పాటు సమాధి చేశారు. అలా హజ్రత్ అలీ సమాధి ఎక్కడ ఉన్నది అనే విషయం ఎవరికి తెలియదు. మరొక కథనములో ఈ విధముగా గలదు: హజ్రత్ హసన్ హజ్రత్ అలీని కూఫాలో ఉన్నటువంటి జఅదా బిన్ హుబైర కుటుంబీకులలో ఒకరి ఇంట్లో సమాధి చేశారు. జఅదను హజ్రత్ అలీ కుమార్తే కుమారుడు అని కూడ చెప్పుకోవడం జరుగుతుంది.

ఇమాం జాఫర్ సాధిఖ్ గారు ఇలా తెల్పుచున్నారు: హజ్రత్ అలీ రజి మృతదేహానికి రాత్రివేళ జనాజ్ చదువడం జరిగింది. ఆపై కూఫాలోనే వారిని సమాధి చేశారు. వారి సమాధిని గోప్యముగా ఉంచారు. ప్రస్తుతం అది కస్రే భవనాల సముధాయం వద్ద ఉన్నది. మరొక కథనములో హజ్రత్ అలీ రజి మృతి చెందిన తరువాత హజ్రత్ ఇమాం హసన్ హజ్రత్ అలీ రజి జనాజను చదువించారు. కూఫా నగరం బయట వారిని సమాధి చేశారు. ఖవారిజ్‌లు లేదా అన్యులు హజ్రత్ అలీ రజి సమాధిని అవమాన పర్చవచ్చునని వారి సమాధిని గోప్యముగా ఉంచారు. కొందరు షియ్యాలు ఈ విధముగా ప్రచారం చేస్తుంటారు. హజ్రత్ అలీ రజి సమాధి నజఫ్‌లో గలదు. నేడు మష్‌హదుల్ నజఫ్ అనబడే ప్రాంతంలో వారి సమాధి ఉన్నది. మరొక కథనములో ఇలా గలదు. కూఫాలో హజ్రత్ అలీ రజిను హత్యచేశారు. కాని వారి సమాధి ఎక్కడ ఉన్నది అనే విషయం మాత్రం గోప్యముగానే ఉన్నది. హజ్రత్ అలీ రజి మృతి చెందిన తరువాత హజ్రత్ ఇమాం హసన్ వారి జనాజ నమాజ్‌ను చదువించారు. హజ్రత్ అలీ రజి మృతదేహాన్ని ఖవారిజ్‌లు అవమాన పరుస్తారు అనే భయంతో కూఫా రాజధాని నగరంలో వారిని సమాధి చేశారు.

అల్లామా ఇబ్నే అసీర్ ఈ విధముగా వ్రాసారు: ఈ కథనము కూడ చాలా ప్రాముఖ్యత గలది. హజ్రత్ అలీ మృతదేహాన్ని ఒంటెపై పెట్టగా ఆ ఒంటె ఎక్కడికో వెళ్ళిపోయింది. అది ఎక్కడికి వెళ్ళిపోయిందో ఎవరికి తెలియదు అని ప్రచారం చేస్తుంటారు, కాని అది సత్యం కాదు. మరి కొందరు మూర్ఖులు, అజ్ఞానులు హజ్రత్ అలీ మృతదేహం మష్‌హదుల్ నజఫ్‌లో ఉన్నదని ప్రచారం చేస్తుంటారు. ఇందుకు వారి వద్ద ఎలాంటి ఆధారం లేదు. వారి ప్రచారంలో ఎలాంటి సత్యం లేదు. వారు ప్రచారం చేస్తున్నచోట ముఘీర బిన్ షుఅబ సమాధి ఉన్నది అని కూడ అంటారు.

(అల్ బిదాయత్ వ న్నిహాయత్ సంపుటి 4, పుట 316-317, సహతు మఖతల రజియల్లాహు తాలా అన్‌హు, దారుల్ ఇల్మియత్ బెహరూత్ 2001)( తారీఖే తబ్రీ సంపుటి 3, పుట 477, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 1987).

ఇబ్నే ఇమాం, ఇబ్నే తైమియా ఇలా అన్నారు. నజఫ్‌లో ఉన్నటువంటి మష్‌హద్ ప్రాంతంలో హజ్రత్ అలీ రజి సమాధి లేదు, అక్కడ కేవలం ముఘీర బిన్ షుఅబ సమాధియే ఉన్నదని విజ్ఞావంతులు ఏకాభిప్రాయంను కల్గియున్నారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కుటుంబీకులు మరియు షియా వారు ఏకదాటిగా మూడు వందల సంవత్సరాలకు పైబడి పరిపాలించిన కాలంలో ఎన్నడు కూడ హజ్రత్ అలీ సమాధి ఎక్కడ ఉన్నది అనే విషయంపై ఎలాంటి ప్రశ్నలు తలెత్తలేదు. హజ్రత్ అలీ మృతి చెందిన మూడు వందల సంవత్సరాల తరువాత ఈ ప్రాంతానికి మష్‌హద్ అలీ అని నామకరణం చేయడ మైనది. కావున ఆ సమాధి హజ్రత్ అలీ సమాధి అని తెల్పు కథనాలు అన్నియు సరైనవి కావు.

(ఇన్సైక్లోపీడియా, సీరత్ సహాబ కరామ్ రజి, సంపుటి 1, పుట 436,

సయ్యదినా అలీ బిన్ అబూ తాలిబ్ రజి, దారుస్సలాము, రియాజ్ 1438)

ఇదియే గాకుండా హజ్రత్ అలీ అల్లామా ఇబ్నే జౌజి తన చారిత్రక పుస్తకంలో ఈ విధముగా తెలియజేశారు. హజ్రత్ అలీ రజిసమాధిని గూర్చి పైన పేర్కొనబడిన కథనాలన్నింటిని పొందుపర్చి వారు ఇలా వ్రాసారు: వల్లాహు ఆలము అయ్యు అఖ్వాలి అసహ్హు అనగా ఏది సరైన కథనమో అల్లాహ్‌యే బాగుగా ఎరుగును.

(అల్ మున్‌తజిమ్, సంపుటి 5, పుట 178, సనత్ 40, ఫసల్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహెరూత్ 2012).

హజ్రత్ అలీ రజి వివాహంలు మరియు వారి సంతానంను గూర్చిన కథనాలు ఈ విధముగా గలవు: హజ్రత్ అలీ వివిధ సందర్భాలలో 8 వివాహాలు చేసుకున్నారు. వారి పేర్లు ఈ విధముగా ఉన్నాయి. ఫాతిమా బిన్తె రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం, ఖౌలా బిన్తె జాఫర్ బిన్ ఖైస్, లైల బిన్తె మస్‌వూద్ బిన్ ఖాలిద్, ఉమ్ముల్ బనీన్ బిన్తె హజమ్ బిన్ ఖాలిద్, అస్మా బిన్తె ఉమైస్, సహబ ఉమ్మే హబీబ్ బిన్తె రబిఅ, అమామ బిన్తె అబుల్ ఆస్ రబిఇ. వీరు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కుమార్తె అయినా హజ్రత్ జైనబ్ కుమార్తె. అలా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు మనుమరాలు అవుతుంది. ఉమ్మే సయీద్ బిన్తె ఉర్వాత్ బిన్ మస్‌వూద్ సఖ్ఫీ. వీరి ద్వారా అల్లాహ్ తాలా వారికి అనేక మంది సంతానాన్ని అనుగ్రహించాడు. వారి సంఖ్య ముప్పైకు పైగా గలదు. వారిలో 14 మంది కుమారులు, 19 మంది కుమార్తెలు గలరు. వారి వంశం హజ్రత్ హసన్, హజ్రత్ హుస్సైన్, ముహమ్మద్ బిన్ హన్ఫియా, అబ్బాస్ బిన్ కలాబియా, అమర్ బిన్ తఘ్లబియా ద్వారా కొనసాగింది.

(అత్తబ్ఖాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 14, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహెరూత్ 1990)(సయ్యదినా అలీ బిన్ అబూ తాలిబ్ రచయిత డాక్టర్ అలీ ముహమ్మద్ సలాబి అనువాదం : పుట 82-83 అల్ ఫుర్ఖాన్ ట్రస్ట్ ఖాన్ ఘడ్ జిల్లాహ్ ముజఫర్ ఘడ్ పాకిస్తాన్).

హజ్రత్ అలీ రజి రజియల్లాహ్ తాలా విశిష్టతలు, ప్రత్యేకతలను గూర్చి ఈ విధముగా గలదు: హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజియల్లాహు తాలా అన్‌హు ఇలా తెల్పుచున్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పినారు: అనా మదీనతుల్ ఇల్మి వ అలీయున్ బాబుహా ఫమన్ అరాద మదీనత ఫల్‌యాతిల్ బాబ్. అనగా నేను విజ్ఞాన నగరం వంటి వాడిని, హజ్రత్ అలీ రజి ఆ నగరానికి ద్వారం వంటివాడు. ఆ నగరంలోకి ప్రవేశించాలని ఆలోచించువారు ఆ ద్వారం గుండానే ప్రవేశించాలి.

(అల్ ముస్తద్రిక్ అలీ సహీహైయిన్ సంపుటి 3, పుట 339, కితాబుల్ మఅరుఫతు స్సహాబ జికర్ ఇస్లామ్ అమీరుల్ మోమినీన్ అలీ హదీస్ 4695, దారుల్ ఫికర్ 2002).

హజ్రత్ ముస్లేహ్‌మౌవూద్ రజియల్లాహ్‌తాలా అన్‌హు ఇలా తెల్పుచున్నారు: హజ్రత్ అలీ రజియల్లాహు తాలా అన్‌హు ఒకసారి ఇలా అన్నారు: అనుచరులలో ధైర్యవంతులు, తెగింపు గలవారు హజ్రత్ అబూబకర్. మరల వారు ఇలా తెల్పినారు: బదర్ యుద్ధం రోజున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు ఒక ప్రత్యేక గుడారంను ఏర్పాటు చేసినప్పుడు ఆ గుడారంను ఎవరు కాపాల కాస్తారు? అని ఆలోచిస్తుండగా హజ్రత్ అబూబకర్ రజి వెంటనే తన ఖడ్గాన్ని ఒరలోంచి బయటికి తీసి, కాపాల కోసం నిలబడ్డారు. వారు ఆ భయంకరమైన పరిస్థితులలో ఎంతో ధైర్యాన్ని ప్రదర్శిస్తూ హుజూర్ (స)కు రక్షణ కల్పించు భాధ్యతను చేపట్టారు. అదే విధముగా హదీస్‌లలో ఈ విధముగా గలదు: ఒకసారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: అనా మదీనతుల్ ఇల్మి వ అలియ్యు బాబుహా అనగా నేను విజ్ఞాన నగరాన్ని, అలీ ఆ నగరానికి ద్వారం వంటి వాడు. కావున హజ్రత్ అలీ రజిను కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉలమాలలో పరిగణించారు. అదే విధముగా ఖైబర్ వంటి భయంకరమైన యుద్ధ సమయాలలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇస్లామీయ పతాకమును హజ్రత్ అలీ చేతికే ఇచ్చేవారు. దీని ద్వారా తెలియునదేమనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో ఉలమాలు అధైర్యవంతులు కాదనే విషయం అర్థమవుతున్నది. అందరికంటే ధైర్యవంతులు.

(తఫ్సీరే కబీర్ సంపుటి 7, పుట 364-365).

ఉలమాలు ధైర్యం అనే శీర్షికపై వారు రజి పేర్కొనుచుండగా ఈ కథనాన్ని తెల్పినారు.

హజ్రత్ అలీ రజి ఒక సందర్భములో ఈ విధముగా తెలిపారు: ఒకానొక కాలంలో నేను ఆకలి వలన కడుపుకు రాళ్ళను కట్టుకునేవాడిని. కాని నేడు నా సద్కా అనగా జకాత్ నాలుగు వేల దీనారులకు చేరుకున్నది. మరొక కథనములో 40వేల దీనారులు అని గలదు. అబూ బహ్ర తన గురువును ఆధారము చేసుకొని ఈ విధముగా ఉల్లేఖించారు: నేను హజ్రత్ అలీని మందమైన లుంగి కట్టుకోగా చూశాను. వారు దానిని 5 దిర్హములకు కొనుగోలు చేశాను, కావున ఎవరైన నాకు మరొక దిర్హమును లాభముగా ఇచ్చినచో నేను దానిని విక్రయించెదను అని తెలిపారు. మరల కథకుడు ఇలా తెల్పినాడు: నేను హజ్రత్ అలీ వద్ద కొన్ని దిర్హములు ఉన్న ఒక సంచిని చూశాను. దానిని గూర్చి వారు ఇలా అన్నారు: ఇవి నా యన్‌బుఉ ఆస్తినుండి నాకు లభించిన లాభము. యన్‌బుఉ ఒక ప్రాంతం పేరు. అది మదీనా నుండి ఏడు సమయాల దూరంలో సముద్రపు అంచున ఉన్నటు వంటి ప్రాంతం. హజ్రత్ అలీ ఒంగరంపై అల్లాహ్ అల్ మలిక్ అని గలదు. అనగా అల్లాహ్‌యే సామ్రాజ్యాధిపతి.

జుమైర్ బిన్ ఉమైర్ ఈ విధముగా తెలిపారు: ఒకసారి నేను నా మేనత్తతో కలసి హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ తాలా అన్‌హా వద్దకు చేరుకున్నాను. నా మేనత్త వారితో ప్రజలలో అందరి కంటే ఎక్కువ గౌరవనీయులు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఎవరు ? అని ప్రశ్నించగా, హజ్రత్ ఆయిషా రజి హజ్రత్ ఫాతిమా అని సమాధానం ఇచ్చారు. పురుషులలో ఎవరు ? అని ప్రశ్నించగా హజ్రత్ అలీ రజి అని సమాధానం ఇచ్చారు. (సునన్ తిర్మిజి, కితాబుల్ మనాకిబ్, బాబ్ మా జాఅ ఫి ఫజ్‌లి ఫాతిమత రజియల్లాహు అన్‌హా, హదీస్ 3874).

హజ్రత్ సఅలబ బిన్ అబూ మాలిక్ ఈ విధముగా తెలిపారు: హజ్రత్ సఅద్ బిన్ ఉబాదహ్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రాతినిధ్యం వహిస్తూ అన్ని యుద్ధాలలో ఇస్లామీయ పతాకాన్ని పట్టుకునేవారు. కాని యుద్ధం ప్రారంభం కాగానే అలీ బిన్ అబూ తాలిబ్ ఆ పతాకమును పట్టుకునేవారు.

(ఉసదుల్ ఘాబా ఫిమఅరుఫతుస్సహాబ లి ఇబ్నే అసీర్ సంపుటి 4, పుట 93, జికర్ అలీ బిన్ అబూ తాలిబ్, దారుల్ ఫికర్ లిత్తబాఅతు వ న్నషర్ వ త్తౌజీఉ బెహెరూత్ 2003).

సఖీఫ్ తెగకు చెందిన ఒక వ్యక్తి ఈ విధముగా తెలిపాడు. హజ్రత్ అలీ నన్ను సాబూర్ ప్రాంతానికి ఆమిల్‌గా నియమించారు. ఈ సాబూర్ ప్రాంతం కూడ ఫర్సియన్‌కు చెందిన ప్రాంతంలోనే గలదు. బహుశా షిరాజ్ అనే ప్రాంతం నుండి సుమారు 100 మైళ్ళ దూరంలో గలదు. ఆ నియామక సందర్భములో ఇలా ఆదేశించారు. ఎవరిని కూడ ఒక దిర్హము పన్నుకోసం కొరడాతో కొట్టకూడదు. ప్రజల సంపదపై దాడి చేయకూడదు, చలికాలంలో, వేసవి కాలంలో వారి దుస్తువులపై దాడి చేయకూడదు. అనగా దుస్తువులు అమ్ముకునే విధముగా పన్నులు వసూలు చేయకూడదు. వారికి ఉపయోగ పడుతున్న జంతువును పన్నుగా అడుగకూడదు. ఎవరిని కూడ ఒక దిర్హము కొరకు నిలబెట్టకూడదు. అనగా ఎవరి నుండి పన్నులు వసూలు చేసిన లేదా జిజియా వసూలు చేసిన వారికి ఇబ్బంది కలుగకుండా, వారిపై భారం పడకుండా చూడవలెను అని సూచించారు. అందుకు నేను ఓ అమీరుల్ మోమినీన్! ఇలా అయినచో నేను మీ వద్ద నుండి ఎలా వెళ్ళుచున్నానో అదే విధముగా ఖాళీగా తిరిగి రావలసి వస్తుంది అని అన్నాను. అందుకు హజ్రత్ అలీ ఇలా అన్నారు. నీకు మంచి కల్గుగాకా!, నీవు ఖాళీ చేతులతో తిరిగి వచ్చిన పర్వాలేదు కాని, ప్రజల వద్ద వారి అవసరానికి అధికముగా ఉన్న సంపద నుండే పన్నులు సేకరించగలరనే ఆదేశం గలదు అని సమాధానం ఇచ్చారు.

(ఉసదుల్ ఘాబా ఫి మాఅరుఫతుస్సహాబ లి ఇబ్నే అసీర్, సంపుటి 4, పుట 98, జికర్ అలీ బిన్ అబూ తాలిబ్, దారుల్ ఫికర్ లిత్తబాఅత్ వ న్నషర్ వ్వ తవాజిఉ బెహెరూత్ 2003)(ముఅజముల్ బల్దాన్ సంపుటి 3, పుట 188).

హజ్రత్ అబ్నె అబ్బాస్ రజి ఇట్లు ఉల్లేఖించారు. హజ్రత్ అలీతో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఉపదేశించిరి. నువ్వు నా సోదరుడివి, నా సహచరుడివి. (కంజులుల్ ఆమాల్, సంపుటి 13, పుట 109, హదీస్ 36356, ఫజాయిల్ అలీ, ముఅస్ససతు రిసాలతు 1981)

అలీ బిన్ రబీఅహ్ ఇట్లు ఉల్లేఖించారు. నేను హజ్రత్ అలీ రజి వద్ద వుండగా వారు స్వారీ చేయుటకు వారి కొరకు ఒక పశువు తీసుకరావడం జరిగింది. వారు పశువు ఎక్కడానికి కాలు పెట్టగానే మూడు సార్లు బిస్మిల్లాహ్ చదివిరి. దాని వీపుపై మంచిగా కూర్చున్నప్పుడు అల్‌హందు లిల్లాహ్ చదివిరి. అనంతరం ఇట్లు దుఆ చేసిరి.

سُبْحٰنَ الَّذِيْ سَخَّرَ لَنَا هٰذَا وَمَا كُنَّا لَهٗ مُقْرِنِيْنَ وَاِنَّآ اِلٰى رَبِّنَا لَمُنْقَلِبُوْنَ

(అజ్జుఖ్‌రుఫ్ : 14-15). అనగా వీటిని మా వశములో చేసిన ఆ

అల్లాహ్ పవిత్రుడు. వాస్తవమునకు తమ శక్తితో వీటిని విధేయులుగా చేయ లేకుంటిమి. మేము నిశ్చయముగా ఒక దినము తమ ప్రభువు వైపు తిరిగి పోవువారము. తర్వాత వారు మూడు సార్లు అల్‌హందులిల్లాహ్, మూడు సార్లు అల్లాహు అక్బర్ అనిరి. తర్వాత ఈ దుఆ చదివిరి.

سبحانك انی قد ظلمت نفسی فاغفر لی فانه لا یغفر الذنوب الا انت

అనగా నువ్వు పవిత్రుడవు. నిశ్చయముగా నేను నా ప్రాణముపై దౌర్జన్యము చేశాను. నన్ను క్షమించుము. అనంతరం వారు హ్యాసించిరి. కథకుడు ఇట్లనెను. ఓ అమీరుల్ ముమినీన్ మీరెందుకు హాస్యించారు? వారిట్లనిరి. నేను చేసినట్లు చేస్తుండగా నేను మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను చూశాను. అనంతరం వారు మరల చిరునవ్వు నవ్విరి. హజ్రత్ అలీ ఇంకా ఇట్లు తెలిపిరి. మీరెందుకు నవ్వినారని నేను వారిని అడగగా వారిట్లు ఉపదేశించిరి. ఓ నా పోషకుడా నా పాపలములను క్షమించుము, నువ్వు తప్ప మరెవడు పాపములను క్షమించలేడని మానవుడు అల్లాహ్‌తో వేడుకున్నప్పుడు అల్లాహ్ నిశ్చయముగా చాలా ఆనందిస్తాడు. ఈ విషయము వలన హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం హాస్యించిరి. (జామిఅ తిర్మిజి, అబ్వాబుద్దావత్, బాబ్ మ యఖూలూ ఇజన్ రకిబ దాబ్బతన్ హదీస్ 3446)

యహ్యా బిన్ యామిర్ ఇట్లు ఉల్లేఖించిరి. ఒకసారి హజ్రత్ అలీ బిన్ అబూ తాలిబ్ ఇట్లు ప్రసంగించిరి. అల్లాహ్ తఆలాను కీర్తించిన తర్వాత వారిట్లనిరి. ఓ ప్రజలారా! మీకంటే పూర్వమున్న ప్రజలు పాపముల వల్లనే నాశనమైపోయారు. వారిలోని సత్కార్యులు, విద్వాంసులు వారిని ఈ విషయముల నుండి నిలువరించేవారు కాదు. కావున వారు పాపములలో హద్దులు మీరినప్పుడు వారిని విభిన్న రకాల శిక్షలు ఆవహించినవి. కనుక మీపై కూడ వారి వలె శిక్ష పడకముందే మీరు కూడ ప్రజలకు పుణ్యమును ఆదేశించగలరు, పాపముల నుండి నివారించగలరు. పుణ్యమును ఆదేశించుట, చెడు నుండి నివారించుట మీ ఆదాయమును తగ్గించదు లేక మిమ్ములను మృత్యువు సమీపానికి చేర్చదు.

(తఫ్సీరుల్ ఖుర్‌ఆనుల్ అజీమ్ లి ఇబ్నే కసీర్ సంపుటి 3, పుట 132, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 1998)

హజ్రత్ జాబిర్ రజియల్లాహు తఆలా ఇట్లు ఉల్లేఖించారు. ఒకసారి మేము మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి ఒక అన్సారి స్త్రీ ఇంట్లో ఉంటిమి. ఆమె వారికి కొరకు ఆహారము సిద్ధము చేసివుండెను అనగా విందు ఏర్పాటు చేసెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఇప్పుడు మీ వద్దకు ఒక స్వర్గ వాసి వచ్చును. అనంతరం హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహు తఆలా అన్‌హు వచ్చిరి. మేము వారికి శుభాకాంక్షలు తెలిపితిమి. మరల వారిట్లనిరి. ఇప్పుడు మీ వద్దకు మరొక స్వర్గ వాసి వచ్చును. అనంతరం హజ్రత్ ఉమర్ రజియల్లాహు తఆలా అన్‌హు ప్రవేశించిరి. మేము వారికి శుభాకాంక్షలు తెలిపితిమి. మూడవ సారి వారిట్లనిరి. ఇప్పుడు మరొక స్వర్గ వాసి వచ్చును. కథకుడు ఇట్లనెను. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ తల ఒక ఖర్జూరపు చిన్న చెట్టు చాటున దాచుకొని, ఇట్లునుచుండిరి. ఓ అల్లాహ్! నువ్వు ఆశించినచో ఈ వచ్చే వ్యక్తి అలీ కావచ్చును. అనంతరం హజ్రత్ అలీ రజియల్లాహు తఆలా అన్‌హు ప్రవేశించిరి. మేము వారికి శుభాకాంక్షలు తెలిపితిమి.

(ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 5, పుట 107, జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ హదీస్ 14604, ఆలముల్ కుతుబ్ బెహ్‌రూత్ 1998).

హజ్రత్ అనస్ ఇట్లు ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఉపదేశించిరి. స్వర్గము మూడు వ్యక్తుల కొరకు నిరీక్షిస్తున్నది. వారు అలీ, అమ్మార్, సల్మాన్.

(ముస్తద్రికుల్ అలా సహీయయిన్ సంపుటి 3, పుట 348, కితాబ్ మఅరుఫతు స్సహాబ జికర్ ఇస్లామ్ అమీరుల్ మోమినీన్ అలీ హదీస్ 4724, ప్రచురణ దారుల్ ఫికర్ 2002)

అబూ ఉస్మాన్ నహ్దీ ఇట్లు ఉల్లేఖించారు. హజ్రత్ అలీ ఇట్లనిరి. ఒక సారి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నా చెయ్యి పట్టుకొని వుండిరి. మేము మదీనాలోని వీధులను దాటి ఒక తోటలోనికి ప్రవేశించాము. ఓ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం! ఈ తోట ఎంత అందంగా వుందని నేను వేడుకున్నాను. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నీ కొరకు స్వర్గములో ఇంతకంటే అందమైన తోట వుంది.

(ముస్తద్రికుల్ అలా సహీయయిన్ సంపుటి 3, పుట 348, కితాబ్ మఅరుఫతు స్సహాబ జికర్ ఇస్లామ్ అమీరుల్ మోమినీన్ అలీ హదీస్ 4724, ప్రచురణ దారుల్ ఫికర్ 2002)

హజ్రత్ అమ్మార్ బిన్ యాసిర్ రజి ఇట్లనిరి. హజ్రత్ అలీ రజితో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు చెప్తుండగా నేను విన్నాను. ఓ అలీ! అల్లాహ్ తఆలా నీకు ఒక విశిష్టత ప్రసాదించాడు. దాని కంటే ఉత్తమమైన విశిష్టత తమ దాసులలో మరెవరికి ప్రసాదించలేదు. అదేమనగా ప్రాపంచికము పట్ల అయిష్టత. నువ్వు ప్రపంచము నుండి ఏమియును తీసుకోనట్లు, ప్రపంచము నీ నుండి ఏమియును తీసుకోనట్లు అల్లాహ్ తఆలా నిన్ను పుట్టించెను. అనగా నీకు ప్రాపంచికము, అందులోని వస్తువుల పట్ల ఎలాంటి ఆసక్తి లేదు. అలాగే ప్రపంచమును ఆశించు ప్రజలు కూడ నీతో సంబంధము నెరుపుటకు ఇష్టపడరు. ఇంకా అల్లాహ్ తఆలా నీకు పేదల పట్ల ప్రేమను అందించెను. వారు నిన్ను తమ ఇమామ్‌గా చేసుకొని ఆనందంగా వున్నారు. నువ్వు వారిని తమ అభిమానులుగా చేసుకొని ఆనందంగా వున్నావు. నిన్ను అభిమానించి, నీ గురించి సత్యము పలికిన వ్యక్తికి శుభవార్త. నీతో కోపము పెట్టుకొని, నీకు వ్యతిరేకంగా అబద్ధమాడిన వ్యక్తి నాశనమగుగాక! మిమ్ములను అభిమానించి, మీ గురించి సత్యము పలికిన ప్రజలు స్వర్గములో మీకు పొరుగువారిగా, మీ భవనములో సహచరులుగా వుందురు. మీతో కోపము పెట్టుకొని, మీ గురించి అసత్యము పలికిన ప్రజలను ప్రళయ రోజున వారిని అత్యధికంగా అసత్యమాడు ప్రజలలో నిలబెడుతానని సంకల్పించెను.

(ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతుస్సహాబ లి ఇబ్నే అసీర్, సంపుటి 4, పుట 96-97, అలీ బిన్ అబూ తాలిబ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003)

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ ఇట్లనిరి. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఉపదేశించిరి. స్వర్గములో నేను ఏ అంతస్తులో ఉంటానో అందులో అలీ రజి, ఫాతిమా రజి వుందురు.

(బర్కాతే ఖిలాఫత్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 2, పుట 254)

హజ్రత్ అలీ రజి అష్రహ్ ముబష్షిరహ్‌లో వున్న విషయము ఇట్లు తెలపబడెను. హజ్రత్ అలీ రజి అష్రహ్ ముబష్షిరహ్ (దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర నోట ఇదే జీవించివుండగానే ఈ ప్రపంచములో స్వర్గ శుభవార్త పొందిన అదృష్టవంతులైన పది మంది అనుచులు)లో చేర్చబడిరి. హజ్రత్ సయీద్ బిన్ జైద్ ఇట్లు ఉల్లేఖించారు. పది మంది స్వర్గస్తులని నేను చెప్పినచో నేను నేరస్తుడిని కాదు. పదవ వ్యక్తి గురించి కూడ నేను అలాగే సాక్ష్యమిచ్చినచో నేరస్తుడిని కాదు. అదెలా అని అడిగినప్పుడు వారిట్లు తెలిపిరి. మేము దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి హిరా పర్వతముపై వుండగా అది కంపించడం మొదలు పెట్టెను. అప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఓ హిరా ఆగు! నిశ్చయముగా నీపైన ఒక ప్రవక్త లేదా సత్యవంతుడు లేదా అమరుడు వున్నాడు. ఆ పది స్వర్గస్తులు ఎవరని మరొకరు ప్రశ్నించగా హజ్రత్ సయీద్ బిన్ జైద్ ఇట్లనిరి. ఒకరు స్వయముగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, అబూబకర్, ఉమర్, ఉస్మాన్, అలీ, తల్హా, జుబైర్, సాద్, అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్. పదవ వ్యక్తి ఎవరని అడుగగా నేనే అని హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజి బదులిచ్చిరి.

(సునన్ త్రిర్మిజీ, అబువాబుల్ మనాకిబ్, బాబ్ మనాకిబ్ అబూల్ అవర్ అస్మా సయీద్ బిన్ జైద్, హదీస్ 3757).

ఇప్పుడు నేను తెలుపబోతున్న సంఘటన ఇంతకు ముందు కూడ ప్రస్తావించబడినది. కాని మనసును అదుపులో పెట్టుకొనుట, గర్వము నుండి దూరముండుటను వివరిస్తు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దీనిని తెలిపినందున నేను మరల ప్రస్తావిస్తున్నాను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. హజ్రత్ అలీ కరముల్లాహ్ వజ్‌హహు ఒక శత్రువుతో పోరాడుతుండిరి. కేవలం దైవ ప్రీతి కొరకు పోరాడుతుండిరి. హజ్రత్ అలీ అతనిని వశపరచుకొనిరి. అనంతరం అతని యదపై కూర్చొనిరి. అతడు వెంటనే హజ్రత్ అలీ ముఖముపై ఉమ్మి వేసెను. వారు వెంటనే అతని యదపై నుండి లేచి నిలబడి, అతనిని విడిచి పెట్టిరి. ఎందుకనగా ఇప్పటి వరకు నేను దైవ ప్రీతి కొరకు నీతో పోరాడుతుంటిని. కాని ఇప్పుడు నువ్వు నా ముఖముపై ఉమ్మి వేసినందున ఇందులో నా మనసు కూడ చేరిపోయింది. కావున నేను నా మనసు కొరకు నిన్ను హత్య చేయదలచ లేదు. ఈ సంఘటనతో స్పష్టముగా తెలుస్తున్నదేమనగా వారు తమ మనసు శత్రువును శత్రువుగా భావించలేదు. వారు (అ) జమాఅత్‌ను ఉపదేశిస్తు ఇట్లనిరి. ఇటువంటి స్వభావము, అలవాటును తమలో కల్పించుకొనవలెను. తమ స్వార్థము, స్వంత ఉద్దేశముల కొరకు ఎవరికైనా బాధ కలిగించినచో, శత్రుత్వ సమస్యను పెంచుకున్నచో అల్లాహ్ తఆలాను ఆగ్రహానికి గురి చేసే దీనిని మించిన మరొక విషయము ఉన్నదా?. (మల్ఫూజాత్ సంపుటి 8, పుటి 105).

మరొక సందర్భమున వారు చాలా వివరంగా ఈ విషయమును విశ్లేషిస్తు ఇట్లనిరి. స్వంత ఉత్సాహము, దైవ నిమిత్త ఉత్సాహములో వ్యత్యాసమును గమనించుటకు హజ్రత్ అలీ రజియల్లాహు తఆలా అన్‌హు ఒక సంఘటనతో గుణపాఠం పొందండి. చరిత్రలో ఇట్లు వ్రాయబడింది. ఒక అవిశ్వాసునితో హజ్రత్ అలీ పోరాటం మొదలయ్యెను. పదే పదే అతణ్ణి పట్టుకునేవారు కాని అతడు తప్పించుకొని పారి పోయేవాడు. తుదకు అతణ్ణి గట్టిగా పట్టుకొని అతని యదపై కూర్చొనిరి. అతణ్ణి ఖడ్గముతో అంతమొందించు సమయములో అతడు క్రింది నుండి వారి ముఖముపై ఉమ్మి వేసెను. అతడు ఇలా చేసినప్పుడు హజ్రత్ అలీ అతని యదను విడిచి నిలబడి, అతనిని విడిచి పెట్టిరి. అప్పుడతడు ఆశ్చర్యముతో హజ్రత్ అలీని ఇట్లడిగెను. మీరు ఇంత కష్ట పడి పట్టుకొంటిరి. నేను మీ ప్రాణ శత్రువుడను. మీ రక్త పిశాచిని. అయినను మీరు నన్ను వశపరచుకున్న తర్వాత ఎందుకు విడిచి పెట్టిరి. ఏమి జరిగింది? హజ్రత్ అలీ ఇట్లు సమాధానమిచ్చిరి. యదార్థ విషయమేమనగా మాకు మీతో వ్యక్తిగత శత్రుత్వము ఏమియును లేదు. ధర్మ వ్యతిరేకత వలన మీరు ముస్లిములను బాధ పెడ్తున్నారు అందుకే మీకు మరణ శిక్ష విధించబడి వుండెను. నేను ధార్మిక అవసరాల కొరకు మాత్రమే నిన్ను పట్టుకొంటుంటిని. కాని నువ్వు నా ముఖముపై ఉమ్మి వేసిన తర్వాత నాకు కోపము వచ్చెను. ఇప్పుడు నా స్వంత విషయము ఇందులో చేరినది. కావున ఇప్పుడు ఇతణ్ణి ఏమి చేయకూడదు, ఏ పని స్వార్థము కొరకు చేయకూడదు, ఏది చేసినా అల్లాహ్ కొరకే చేయవలెను. నా ఈ పరిస్థితిలో తేడా వచ్చి, నా కోపము దూరమైన తర్వాత నీకు అదే శిక్ష పడవలెనని నేను భావించితిని. ఈ విషయమును విని అవిశ్వాసుడు ఎంతో ప్రభావితమైనాడు, అవిశ్వాసము అతని హృదయములో నుండి మాయమైపోయెను. ఏ ధర్మమును పాటించి మానవుడు ఇంతటి పవిత్ర మనసును పొందునో దానిని మించి ప్రపంచములో మరే ధర్మము మంచిదై వుండవచ్చునని అతడు భావించెను. కనుక అతడు తక్షణమే పశ్చత్తాపమునకు గురై ఇస్లాంలో చేరెను.

(మల్ఫూజాత్ సంపుటి 9, పుట 219).

ఫలితములను చూపించు నిజమైన నిష్టాపరత ఇది.

హజ్రత్ అలీ రజి తో ఈ యూదుని యుద్ధమును హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి కూడ దాదాపు ఇలాగే ప్రస్తావించారు. వారిట్లనిరి. హజ్రత్ అలీ రజియల్లాహు అన్‌హు ఒక యుద్ధములో పాల్గొనిరి. అతి కొద్ది మంది ఎదురించగల ఒక పెద్ద శత్రువుతో వారు తలపడిరి. కొన్ని గంటల వరకు ఆ యూద వీరునితో వారు పోరాడిరి. తుదకు కొన్ని గంటల పోరాటం తర్వాత వారు ఆ యూదుణ్ణి క్రింద పడేసి అతని యదపై కూర్చొనిరి. ఖడ్గముతో అతణ్ణి హత్య చేయబోతుండగా అకస్మాత్తుగా ఆ యూదుడు వారి ముఖముపై ఉమ్మి వేసెను. వెంటనే వారు అతణ్ణి విడిచి దూరముగా నిలబడిరి. ఆ యూదుడు తీవ్ర ఆశ్చర్యానికి గురై ఇట్లడిగెను. కొన్ని గంటలు తలపడిన తర్వాత మీరు నన్ను క్రింద పడేసిరి. కాని ఇప్పుడు ఒక్కసారిగా మీరు నన్ను విడిచి పెట్టిరి. ఇదెంతటి మూర్ఖత్వము. బదులుగా హజ్రత్ అలీ ఇట్లనిరి. ఇది మూర్ఖత్వము కాదు. నేను నిన్ను క్రింద పడేసిన తర్వాత నువ్వు నా ముఖముపై ఉమ్మి వేసినావు. కావున ఇతడెందుకు నా ముఖము పై ఉమ్మివేసాడని ఒక్కసారిగా నాకు కోపము వచ్చెను. ఇప్పటి వరకు నేను చేస్తున్నది అల్లాహ్ కొరకు చేస్తుంటిని. ఉమ్మి వేసిన తర్వాత నేను యుద్ధము కొనసాగించినచో నా మనసు కోపము వలన నువ్వు హత్య చేయబడుదువు. కావున ఇప్పుడు నిన్ను విడిచి పెట్టుట శ్రేయస్కరమని నేను భావించతిని. కోపము దూరమైన తర్వాత మరల నేను అల్లాహ్ కొరకు పోరాడెదను.

(అహ్మదియ్యత్ ప్రపంచములో ఇస్లామీ తాలీమ్ వ తమద్దున్... అన్వారుల్ ఉలూమ్, సంపుటి 16, పుట 132)

మిగతా విషయములు తర్వాత ప్రస్తావించబడును. ఇన్ షా అల్లాహ్. ఇప్పుడు నేను మరొక విషయము కూడ చెప్పదలచితిని. నేడు నూతన సంవత్సరపు మొదటి రోజు, మొదటి జుమా కూడ. ఈ సంవత్సరం జమాఅత్ కొరకు, మానవత్వానికి శుభదాయకము కావాలని దుఆ చేయండి. మనము కూడ మన కర్తవ్యమును నెరవేర్చుతు గతము కంటే ఎక్కువ అల్లాహ్ వైపు మొకరిల్లువారము, తమ ప్రార్థన ప్రమాణమును పెంచువారము అగుదుము గాక! ప్రపంచీకులు కూడ తమ జన్మ ఉద్దేశమును అర్థము చేసుకుంటు అల్లాహ్ తఆలా హక్కును చెల్లించువారగుదురు గాక! ఒకరు మరొకరి హక్కులను హరించే బదులు అల్లాహ్ తఆలా ఆదేశములను ఆచరిస్తు ఒకరు మరొకరి హక్కులను చెల్లించువారగుదురు గాక! లేనిచో అల్లాహ్ తఆలా తమ పద్ధతిలో ప్రపంచీకుల దృష్టిని వారి విధుల వైపు మళ్ళించును. మనము, ప్రపంచీకులందరు ఈ విషయమును అర్థము చేసుకొని, తమ అంతమును సవరించుకున్నచో బాగుండును.

గత ఒక సంవత్సరం నుండి మనము ఒక అత్యంత ప్రమాదకరమైన మహమ్మారిని ఎదుర్కొంటున్నాము. ప్రపంచములోని ఏ దేశము కూడ ఈ వ్యాధి నుండి తప్పించుకోలేదు. ఒక చోట తక్కువ మరో చోట ఎక్కువ ప్రబలినది. ఈ వ్యాధి అల్లాహ్ తఆలా వైపు, మన హక్కులను, విధులను గుర్తు చేయుటకు వచ్చి వుండవచ్చునని ప్రపంచములోని అధికులు ఆలోచించడం లేదు. ఇలా ఆలోచించుటకు సిద్ధముగా లేరు కూడ.

కొన్ని నెలల క్రితం నేను చాలా మంది ప్రభుత్వాధినేతలకు ఇటు వైపు సూచిస్తు ఉత్తరములు వ్రాశాను. దీని ఆధారంగా నచ్చచెప్పుటకు ప్రయత్నించాను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం పంక్తుల ద్వారా తమ హుక్కులు, విధులను విస్మరించినందుకు, హింసలో హద్దులు మీరినందున ఈ విపత్తులు సంభవించినవని, కావున దృష్టి సారించండని గుర్తు చేశాను. కొందరు ప్రభుత్వాధినేతలు సమాధానము కూడ ఇచ్చారు. కాని వారి సమాధానాలు ప్రాపంచికపరంగా వుండెను. అనగా మేము కూడ ఇలాగే చేయదలచినాము. ప్రాపంచీకుల తరహాలో మాట్లాడారు. ధార్మిక పరంగా వ్రాయలేదు. నేను చెప్పినట్లు దైవ చింతనలో ఏర్పడిన పెద్ద అంతరమును చర్చించనే చర్చించలేదు. అవును తప్పక ఇలాగే జరగవలెను, తమ పరిస్థితులను మార్చుకొని, ఆచరణాత్మకంగా అడుగులు వేయదలచినామని ఎవరు వ్రాయలేదు. ఈ మహమ్మారి తర్వాత చాలా భయంకరమైన ఫలితములు ఏర్పడునని వీరికి తెలిసినను వీరు దేశ ప్రజల సానుభూతిపరులుగా మారి అసలు ఉద్దేశము వైపు ప్రజలకు సూచించడం లేదు. ప్రపంచములోని ప్రతి నాయకునికి, ప్రతి వివేకికి, ప్రతి వ్యాఖ్యాథకు ఈ విషయము మంచిగా తెలుసు. అయినను నిజమైన పరిష్కారము వైపు దృష్టి లేదు. కేవలం ప్రాపంచిక కోరికల వైపు మాత్రమే దృష్టి వుంది.

ఈ వ్యాధికి గురైన వారు దీని వలన ప్రతి ఒక్కరు ఆర్థికంగా, ఆరోగ్యపరంగా బలహీనమవడమే కాక పెద్ద పెద్ద ధనిక ప్రభుత్వములు సైతం ఆర్థికంగా కుంగి పోయినవి. ప్రపంచీకుల వద్ద ఇందుకు కేవలం ఒక్క పరిష్కారము మాత్రమే గలదు. అనగా ఇటువంటి పరిస్థితి ఏర్పడినప్పుడు, ఆర్థిక సంక్షోభము తలెత్తినప్పుడు చిన్న చిన్న ప్రభుత్వముల అర్థికమును వశపరచుకోవడం. అనగా వారిని ఏదో ఒక రకంగా ప్రలోభ పెట్టి, తమ వలలో వేసుకొని, అనంతరం ఏదో ఒక సాకుతో వారి స్థిరాస్తులను వశపరచుకోవడం. ఇందుకు వర్గములు ఏర్పడును, ఏర్పడుతున్నవి. అంతర యుద్ధము మరల మొదలైనది. మొదలైనదని కూడ కొందరంటున్నారు. ఈ విధంగా అసలు ఆయుధములతో యుద్ధము మొదలు కావచ్చును. అటులైనచో భయంకర యుద్ధమగును. అనంతరం వీరు మరొక లోతైన బావిలో పడుదురు. బీద దేశములు ఇప్పటికే క్లిష్ట పరిస్థితులలో వున్నవి. ధనిక దేశ పౌరులు కూడ ఇబ్బందులకు గురై, తీవ్ర భయంకర స్థితి వరకు పడిపోవుదురు. ప్రపంచము ఈ స్థితికి చేరుకోక ముందే మనము మన కర్తవ్యమును నెరవేర్చుతు ప్రపంచమునకు చైతన్యము కలిగించవలెను. మనము మన కర్తవ్యమును ఈ తరహాలో చెల్లించినప్పుడే, ప్రజలకు ఈ తరహాలో నచ్చచెప్పినప్పుడే ఈ

| ఇమామ్ వాఖ్యములు | "ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

| ఇమామ్ వాఖ్యములు | "ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

సంవత్సరం శుభాకంక్షల సంవత్సరమగును. ఇదంతా చేయుటకు మనము మన స్థితిగుతలను పరిశీలించుకోవలెను. అల్లాహ్ తఆలా హక్కులను స్వచ్ఛందంగా చెల్లించు విధంగా, దాసుల హక్కులను కూడ చెల్లించు విధంగా ఈ కాలపు ఇమామ్, మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్‌ను విశ్వసించినవారమైన మన పరిస్థితులు మారినవా! లేదా ఇంకా మన సంస్కరణ, ఒకరు మరొకరి ప్రేమానురాగ, మనోభావాలను ఉన్నత ప్రామాణానికి చేర్చుకోవలసిన అవసమున్నదా అని ఆత్మ పరిశీలన చేసుకోవలెను. తనకు చాలా పెద్ద పని అప్పగించబడెనని ప్రతి అహ్మది గుర్తుంచుకోవలెను. దానిని నెరవేర్చుటకు తమలో, తమ సమాజములో, అహ్మదియ్య సమాజములో ప్రేమానురాగము, సోదరభావమును కల్పించుకొనవలెను. అనంతరం హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎగుర వేసిన పతాకము నీడన ప్రపంచాన్ని చేర్చవలెను. అది అల్లాహ్ తఆలా దైవ ఏకత్వ పతాకము. అప్పుడే మనము మన బైఅత్ ఉద్దేశములో సఫలము కాగలము. అప్పుడే మనము మన బైఅత్ హక్కును నెరవేర్చినవారము కాగలము. అప్పుడే మనము అల్లాహ్ తఆలా శుభములకు వారసులము కాగలము. అప్పుడే మనము క్రొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలుపుటకు, స్వీకరించుటకు అర్హులము కాగలము. అల్లాహ్ తఆలా ఇందుకు మనందరిని అనుగ్రహించుగాక! ప్రతి అహ్మదీ పురుషుడు, స్త్రీ, యువకుడు, బాలుడు ఈ విషయమును గ్రహించుతు ఈ సంవత్సరం నేను ప్రపంచములో విప్లవము సృష్టించుటకు తన ప్రతిభను మొత్తం వినియోగిస్తానని ప్రతిజ్ఞ చేయవలెను. ఇందుకు అల్లాహ్ తఆలా ప్రతి అహ్మదీని అనుగ్రహించుగాక!

ప్రస్తుతం పాకిస్తాన్ అహ్మదీయుల కొరకు, అల్‌జజాయిర్ (దీవుల) అహ్మదీయుల కొరకు నేను దుఆ చేయాలని వరుసగా సూచిస్తున్నాను. వీరిని తమ దుఆలలో గుర్తుంచుకోండి. పాకిస్తాన్‌లో కొన్ని చోట్ల కొందరు మౌల్వీలు, ప్రభుత్వ అధికారులు హింసలకు పాల్పడుతున్నారు. సవరణకు అర్హులు కాని ఇటువంటి వారిని అల్లాహ్ తఆలా త్వరగా శిక్షించుగాక! ఎవరు సంస్కరణకు అర్హులో ఎవరు అర్హులు కారో అల్లాహ్ తఆలాకు బాగా తెలుసు. ఎవరి సంస్కరణ కాదని నిర్ణయించబడెనో వారిని త్వరగా అల్లాహ్ తఆలా శిక్షించుగాక! ప్రవక్త అవమాన చట్టము క్రింద వీరు అహ్మదీయులను హింసించుటకు ప్రయత్నిస్తున్నారు. అహ్మదీయులు తమ సంస్కరణకు ఉపయోగిస్తున్న కొన్ని మార్గాలపై ఆంక్షలు విధించుటకు ప్రయత్నిస్తున్నారు. అల్లాహ్ తఆలా ఆయా ఆంక్షలను వేగంగా దూరము చేయుగాక! వాటి నుండి మనకు మోక్షము కల్పించుగాక! వాస్తవానికి వీరు ప్రపంచ దయాసాగరుని పేరును అప్రతిష్ట పాలు చేస్తున్నారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గౌరవము కొరకు తమ ప్రాణాలు త్యాగము చేయువారే అహ్మదీయులు. నేడు ప్రపంచమును ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పతాకము నీడన చేర్చుటకు అందరి కంటే ఎక్కువ చిత్తశుద్ధితో పని చేసేవారు అహ్మదీయులే. ఇంకా వాస్తవం చెప్పాలంటే అహ్మదీయులు మాత్రమే ఈ పని చేస్తున్నారు.

ఈ ప్రపంచీకులు ప్రపంచ ప్రభుత్వములు, ధన మోజులో మనపై దౌర్జన్యము మాత్రము చేయగలరు. కాని మనము అత్యంత గొప్ప మిత్రుడు, మహా గొప్ప సహాయకుడైన అల్లాహ్‌ను విశ్వసించేవారమని వీరు గుర్తుంచుకోవలెను. అల్లాహ్‌యే అత్యంత గొప్ప మిత్రుడు, మహా గొప్ప సహాయకుడు. అతని సహాయము నిశ్చయముగా వచ్చును. తప్పక వచ్చును. ఇప్పుడు తమ మదిలో శక్తి, సామర్థ్యము గల వారని ప్రపంచీకులు భావిస్తున్నారు. అల్లాహ్ తఆలా సహాయము వచ్చినప్పుడు ఇటువంటి వ్యక్తుల నామరూపాలు కనిపించవు. దుఆలతో మన ప్రార్థనలను మరింత అలంకరించుట మన కర్తవ్యము. ఇలా మనము చేసినప్పుడు మనము సఫలమగుదుము.

అందరిని నిర్దోషులుగా విడుదల చేశారని అల్ జాజయిర్ గురించి కూడ నేను గతములో చెప్పివుంటిని. అక్కడ ఒక న్యాయస్థానము అందరిని విడుదల చేసింది. మరొక న్యాయస్థానము కూడ కొద్ది పాటి జరిమానా విధించి దాదాపు అందరిని విడుదల చేసింది. కాని ఇప్పటికి అక్కడ కొందరు కారాగారములో ఖైదీలుగా వున్నారు. త్వరగా వారి విడుదలకు అల్లాహ్ తఆలా మార్గములను సుగమం చేయుటకు దుఆ చేయండి. పాకిస్తాన్‌లోని ఖైదీల విడుదల కొరకు కూడ దుఆలు చేయండి. హజ్రత్ ముహమ్మద్ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెచ్చిన దైవ ఏకత్వ జెండాను ప్రపంచములో నలు వైపుల మనము ఎగురవేసినప్పుడే మనకు సంవత్సరం ఆరంభ సంతోషములు లేదా పండుగ సంతోషములు నిజమైన రీతిలో లభించును. మానవులు మానవ విలువలను గుర్తించినప్పుడు, పరస్పరం ద్వేషములు ప్రేమగా మారినప్పుడు ఆనందములు కలుగును. ఈ సంతోషము కలుగుటకు కూడ అల్లాహ్ తఆలా తగిన ఏర్పాట్లు చేయుగాక! అవతరించిన మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్‌ను విశ్వసించుటకు ముస్లిం పక్షమును కూడ అనుగ్రహించు గాక! అల్లాహ్ తఆలా, అతని దాసుల హక్కులను చెల్లించుటకు శ్రద్ధ వహించాలని ప్రపంచమునకు కూడ తెలివి తేటలు ప్రసాదించుగాక! ప్రతి దేశములో ప్రతి అహ్మదీని అల్లాహ్ తఆలా రక్షించు గాక! ఈ సంవత్సరము ప్రతి అహ్మదీ కొరకు, ప్రతి మానవుని కొరకు కరుణ, శుభములతో కూడినదగుగాక! గత సంవత్సరములలో అల్లాహ్ తఆలా కోపమునకు కారణమగు మనతో సంభవించిన లోపాలు, తప్పుల నుండి అల్లాహ్ తఆలా మనందరిని రక్షించుగాక! వాటి వలన మనము కొన్ని బహుమానములను కోల్పోయాము. అల్లాహ్ తఆలా తమ బహుమానములు, శుభములకు మనందరిని వారసులు చేయు గాక! మనము స్వచ్ఛమైన విశ్వాసులము అగుదుము గాక! ఈ దుఆలకు మనందరిని అనుగ్రహించు గాక! --- ఖుత్బా సానియా ---

**మహత్యములను గూర్చి తప్పుడు సిద్ధాంతాలు**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చేసిన ఏడవ కార్యమేమనగా మహత్యములను గూర్చి గల చెడు అభిప్రాయాలను వారు అలైహిస్సలాం సవరించిరి. ప్రాపంచీకులు మహత్యములను రెండు రకాలుగా విభజించుకొనిరి. ఒకరు మహాత్యమునలు పూర్తిగా వ్యతిరేకించే వారు. మరి కొందరు ప్రతి చిన్న చిన్న విషయమును కూడ మహత్యముగా భావించేవారు. మహత్యములను పూర్తిగా వ్యతిరేకించేవారికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఆధారాలను చూపడమే గాకుండా, వారు స్వయముగా వారి ద్వారా బహిర్గతమయ్యే మహత్యములను కూడ వారికి చూపించి వారి నోరును శాశ్వతముగా మూసివేసిరి.

ప్రతి చిన్న చిన్న విషయమును కూడ మహత్యముగా భావించేవారికి మహత్యము ఒక అదృశ్య శక్తి వలన బహిర్గతమయ్యే ప్రక్రియ పేరు అని, ఆ అదృశ్య శక్తి ప్రదర్శనను తిలకించుటకు, అపారమైన సామర్థ్యము ఉండాలని కూడ తెల్పిరి. అంతేగాకా వారు అలైహిస్సలాం విశ్వసనీయమైన మహత్యములకు ఈ క్రింది నిబంధనలను వివరించిరి. 1) దైవ గ్రంథములో పేర్కొనబడిన మహత్యము లేదా అసాధారణమైన చారిత్రక నిదర్శనాలు గల మహత్యములు. 2) చూడడానికి ఆశ్చర్యమును కల్గించిన కూడ అవి దైవ సాంప్రదాయమునకు విరుద్ధమైనవి కాకూడదు. ఉదా॥ ఈ ప్రపంచములో ఏ మృతజీవి కూడ సజీవం కాదని దేవుడు తెల్పుచున్నప్పుడు, ఫలానా ప్రవక్త, ఫలానా దైవజనుడు మృత జీవులను సజీవం చేసేవాడని పేర్కొనడం పవిత్ర ఖుర్ఆన్ ఆదేశానికి విరుద్ధముగా ఉన్నందున దానిని మనము విశ్వసించలేము. ఎందుకనగా మహత్యములు ప్రదర్శించే అస్థిత్వమే మృత జీవులు సజీవం కాలేవని నిశ్చయముగా తెలుపుచున్నాడు.

3). మహత్యములలో ఒక వంతు గోప్యత చాలా అవసరం. ఒకవేళ గోప్యత లేనిచో ఆ మహత్యము వలన వృద్ధి చెందే విశ్వాసం వృధా అయిపోతుంది. ఉదా॥ ఒకవేళ ఇజ్రాయిల్ దేవదూత ప్రత్యక్షమై మీరు ఫలానా ప్రవక్తను విశ్వసించండి, లేనిచో మీ ప్రాణాలు తీసుకెళ్ళెదనని హెచ్చరించినచో ప్రజలు తప్పకుండ ఆ ప్రవక్తను విశ్వసించెదరు. అలాంటి విశ్వాసము యొక్క ప్రయోజనము ఏమిటి?. అందుకే మహత్యములలో గోప్యత అవసరం. ఎందుకనగా మహత్యములు విశ్వాసం కొరకే ప్రదర్శించబడుతాయి.

وآخر دعوانا ان الحمد للہ رب العلمين

| **ఇమామ్ వాఖ్యములు** | “ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాదించరు” (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379) |
|---|---|

**SUFI AHMAD Sb. Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)**

**నూరుల్ ఇస్లాం శాఖ:**
**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

భూమండలంపై నుండి కనుమరుగైన దైవారాధనను పున:స్థాపించడమే ప్రవక్తల ప్రథమ కర్తవ్యం. ప్రజలు తమను విశ్వసించాలని, తమ సృష్టికర్తను గుర్తించాలని, ఏకేశ్వర ఆరాధన ఆధిక్యము సాధించాలని మన ప్రియతమ నాయకులు సయ్యదినా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాము అలైహి వసల్లం చాలా ఆకాంక్షను కల్గి ఉండేవారు. ప్రజలు తమను విశ్వసించాలనే ఆకాంక్ష వారి హృదయములో ఎంతగా ఉండేదనగా చివరికి అల్లాహ్ తాలాయే " **లా అల్లక బాఖిఉన్ నఫ్సక అల్లా యకూనూ మోమినీన్** " అనగా ఓ ముహమ్మద్! (సల్లల్లాహు అలైహి వసల్లం) ప్రజలు ఎందుకు విశ్వసించడం లేదనే ఆవేదనతో నీవు నిన్ను నాశనం చేసుకుందువా? అని ఓదార్చవలసి వచ్చింది. హదీస్‌లో ఈ విధముగా గలదు. ఒక సందర్భములో ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అలీ రజియల్లాహు తాలా అనుహుకు ప్రచార ప్రాముఖ్యతను తెల్పుచూ ఇలా వివరించిరి. దేవుని సాక్షిగా తెల్పుచున్నాను!, ఒకవేళ నీ ద్వారా ఏ ఒక్క వ్యక్తి అయినా మార్గదర్శనం పొందినచో అది నీకు ఎర్రని ఒంటె లభించిన దానికన్న ఉత్తమమగును.

**(ముస్లిం కితాబుల్ ఫజాయిల్ ఫజాయిల్ అలీ బిన్ అబూతాలిబ్, బుఖారి కితాబుల్ జిహాద్. ఆధారం: హదీఖతుస్సాలిహీన్ హదీస్: 335)**

ఎవరైనా విశ్వసించినచో ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతగా సంతోషపడేవారో తెలలియజేయు కొన్ని ఉదాహరణలను పాఠకుల ముందు ప్రవేశపెట్టడం జరుగుతుంది. పాఠకులు వీటి ద్వారా ప్రచార ప్రాముఖ్యతను గుర్తించగలరు.

హజ్రత్ అనస్ (రజి) ఇలా ఉల్లేఖించిరి: ఒక యూదుని కుమారుడు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సేవకునిగా పని చేసేవాడు, ఒకసారి అనారోగ్యమునకు గురి అయ్యెను. ఆఁ హజ్రత్ సల్లల్లాము అలైహి వసల్లం అతనిని పరామర్శించుటకు వెళ్ళిరి. అతని తల వద్ద కూర్చొని అతని స్థితిగతులన్నింటిని అడిగి తెలుసుకొనిరి. ఆ తరువాత ఇస్లాం స్వీకరించమని ప్రోత్సహించిరి. ఆ బాలుడు తన ప్రక్కనే ఉన్న తన తండ్రి వైపు చూసెను. అందుకు అతని తండ్రి హుజూర్ (స) సూచనను పాటించమని సముఖతను తెలుపెను. ఫలితముగా ఆ బాలుడు ఇస్లాంను స్వీకరించెను. ఆ సమయంలో ఈ బాలుడిని నరకపు అగ్ని నుండి కాపాడిని అల్లాహ్‌కే సకల ప్రశంసలని కొనియాడుతూ ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతో సంతోషముతో అక్కడి నుండి వచ్చిరి. **(బుఖారి, కితాబుల్ జనాయిజ్, బాబ్ ఇజా అస్‌లమ సబియ్యు ఫమాత హల్ యుసల్లి అలైహి. ఆధారం హదీఖతుస్సాలిహీన్ హదీస్ :586)**

ఇస్లాంను గూర్చి ప్రచారం చేయడం నిశ్చయముగా వారి ప్రథమ కర్తవ్యం. వారు తమ కర్తవ్యమును జీవితమంతయు నెరవేర్చిరి. కాని ఈ ప్రచారం వెనుక మానవజాతి పట్ల వారికి గల అమితమైన ప్రేమానురాగాలు, కరుణా కటాక్షములు కూడ తమ పాత్రను పోషించాయి. మానవజాతి పట్ల అవతారులు జన్మనిచ్చిన తల్లి కన్న అధికముగా ప్రేమను వాత్సల్యమును చూపుతుంటారు. అందువలనే ఒక సేవకుడు విశ్వసించడం వలన అతడు నరకపు అగ్ని నుండి కాపాడబడినాడని హుజూర్ (స) ఎంతో సంతోషమును వ్యక్తపర్చిరి. ఈ క్రమంలోనే అద్దాస్ విశ్వసించిన విశ్వాసపు ఘట్టమును మీ ముందు ప్రస్తావించెదను.

ప్రవక్తృత్వపు 10వ సంవత్సరములోని షవ్వాలు మాసంలో ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒంటరిగా తాయిఫ్ నగరానికి ప్రచార నిమిత్తం వెళ్ళిరి. మరి కొన్ని ఉల్లేఖనంలో వారి (స) కు తోడుగా హజ్రత్ జైద్ బిన్ హారిస్ వెళ్లినట్లు గలదు. అక్కడికి చేరుకొని హుజూర్ (స) 10 రోజులు బస చేసిరి. నగరంలోని ధనికులందరితో ఒకరి తరువాత మరొకరిని కలుసుకుంటూ వచ్చిరి. దురదృష్టవశాత్తు ఆ సమయంలో మక్కా వలే ఆ నగరానికి కూడ విశ్వాసం పొందు భాగ్యం లేకుండెను. అందుకే అందరు తిరస్కరించారు పైగా హేళన కూడ చేసారు. చివరికి వారు తాయిఫ్ నగరంలోని ప్రముఖ ధనికులైన అబ్దుయాలీల్ వద్దకు వెళ్ళి ఇస్లాం ప్రచారం చేసిరి. కాని అతడు కూడ అందరి వలే తిరస్కరించెను. పైగా అవమానపరుస్తూ " ఒకవేళ నీవు సత్యవంతుడవే అయినచో నేను నీతో మాట్లాడుటకు అర్హుడను కాదు, ఒకవేళ నీవు అసత్యవంతుడవే అయినచో నీకు నాతో మాట్లాడవలసిన అవసరం లేదు " అని సమాధానం ఇచ్చెను. మరల హుజూర్ (స) ప్రచారానికి నగర యువకులు ఎక్కడ ప్రభావితులైపోతారో అనే భయంతో మరల హుజూర్ (స)తో " మీరు ఇక్కడి నుండి వెళ్లిపోవడమే మంచిది. ఎందుకనగా ఇక్కడ ఎవరు కూడ మీ ప్రచారాన్ని వినుటకు సముఖముగా లేరు" అని తెలుపెను. ఆ తరువాత అతడు నగరానికి చెందిన కొంతమంది ఆవార యువకులను హుజూర్ (స) వెంట పంపెను. ఆఁ హజ్రత్ సల్లల్లాము అలైహి వసల్లం నగరం నుండి బయటకు వెళ్ళుచున్న సమయంలో వారందరు అరుపులు అరుస్తూ వారి (స) ను వెంబడించిరి. హుజూర్ (స) పై రాళ్ళు రువ్విరి. అందువలన హుజూర్ (స) శరీరమంతయు రక్తంతో నిండెను. మూడు మైళ్ళ దూరం వరకు ఆవార యువకులు హుజూర్ (స)ను దూషిస్తూ, రాళ్ళు రువ్వుచూ వెంబడించిరి.

తాయిఫ్ నుండి 3 మైళ్ళ దూరంలో మక్కా సంపన్నుడైన ఉత్బా బిన్ రబీయ తోట గలదు. ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ తోటలోకి ప్రవేశించి ఆశ్రయం పొందిరి. ఆ దుర్మార్గులు అలసిపోయి వెనుదిరిగి పోయిరి. చివరికి వారు (స) ఒక నీడలో నిలబడి అల్లాహ్ తాలాతో ఇలా దుఆ చేసిరి:

"ఓ అల్లాహ్! నేను నా బలహీనశక్తి వలన, ప్రణాళిక విఫలం చెందడం వలన, ప్రజలను ఎదుర్కొనుటలో నా నిస్సహాయత వలన నేను నీ వద్దనే పిర్యాదు చేయుచున్నాను. ఓ నా దేవా! నీవే అందరికన్న ఎక్కువ దయచూపువాడవు. బలహీనుల మరియు నిస్సహాయుల రక్షకుడవు నీవే. నీవే ఆరాధ్యుడవు...... నేను నీ నుండి వెలువడు కాంతిలోనే ఆశ్రయంను వేడుకొనుకుచున్నాను. ఎందుకనగా అంధాకారములను తొలగించువాడవు నీవే. ఇహపరలోకాల అనుగ్రహాలకు నీవే మానవులను వారసులుగా నిలుపుదువు.

ఉత్బా బిన్ షోబా ఆ సమయంలో తన తోటలోనే ఉన్నాడు. అతడు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఆ దీన స్థితిలో చూడగానే బహుశా దూరపు బంధుత్వం వలన లేదా తమ వంశస్థులని భావించినందున లేదా మరే విధముగానైన ప్రభావితం చెంది తన క్రైస్తవసేవకుడైన అద్దాస్‌తో ఒక ద్రాక్ష పండ్లుగల పళ్ళెమును పంపించెను. హుజూర్ (స) ఆ పళ్ళేమును తీసుకొనిన తరువాత నీవు ఎవరవరు? ఎక్కడ ఉంటావు? ఏ ధర్మమును పాటిస్తుంటావు? అని హుజూర్ (స) అద్దాస్‌ను ప్రశ్నించిరి. అందుకు అతడు నేను నైన్వాకు చెందినవాడిని, నేను క్రైస్తవ ధర్మమును పాటించెదను అని సమాధానం ఇచ్చెను. అందుకు హుజూర్ (స) దేవుని స్వచ్ఛమైన దాసుడు యూనుస్ బిన్ మత్తా అవతరించిన నైన్వా ప్రాంతమేనా? అని అడిగిరి. అందుకు అద్దాస్ అవును అని సమాధానం ఇచ్చెను. ఆపై కాని మీకు యూనుస్‌ను గూర్చిన విషయము ఎలా తెలుసునని ప్రశ్నించెను. అందుకు హుజూర్ (స) అతడు నా సోదరుడు. అతడు కూడ దేవుని ప్రవక్త, నేను కూడ దేవుని ప్రవక్తనే అని సమాధానం ఇచ్చి, అతనికి ఇస్లాంను గూర్చి ప్రచారం చేసిరి. ప్రచార ప్రభావం అతనిపై అమితముగా పడడంతో అతడు ముందుకు వచ్చి హుజూర్ (స) చేతిని ముద్దు పెట్టుకొనెను. ఆ దృశ్యమును దూరం నుండి ఉత్బా మరియు షైఅయిబా తిలకించిరి. అద్దాస్ వారి వద్దకు చేరుకోగానే వారు వెంటనే అద్దాస్ నీకు ఏమైంది? నీవు అతని చేతిని ఎందుకు ముద్దు పెట్టుకున్నావు? ఆ వ్యక్తి నిన్ను నీ ధర్మము నుండి వేరుచేయును, నిజానికి అతని ధర్మము కన్న నీ ధర్మమే ఉత్తమమైనదని బుజ్జగించసాగిరి.

**(సీరత్ ఖాతమున్నబియ్యీన్, రచయిత హజ్రత్ మిర్జా బషీరొద్దిన్ ఎం.ఏ రజి గారు. పుట 182, ప్రచురణ 2004)**

అద్దాస్ విశ్వసించిన విశ్వాసభరిత విధానమును తెల్పుచూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) ఇలా తెల్పిరి: వారి పదాలలోనే ఈ అంశంను పఠించుము. వారిట్లు తెల్పిరి:

"అద్దీస్ నైన్వా ప్రాంతీయుడు, క్రైస్తవ ధార్మికుడు. అతడు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందుకు ద్రాక్ష పండ్లను తీసుకవచ్చినప్పుడు

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
➤ Rajahmundry
➤ Kadiyapu lanka, E.G.dist.
➤ Andhra Pradesh 533126.
➤ #email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక

Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516 ఖాదియాన్

POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 6. Thursday, 18 FEB 2021 Issue No. 07.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

హుజూర్ (స) అపార దయామయుడు, పరమకారుణ్య మూర్తి అల్లాహ్ నామముతో (భుజిస్తున్నాను) అని వాటిని తీసుకొనిరి. ఆ పదాలు ఆలకించగానే అతని హృదయములో క్రైస్తవ ధర్మపు ఉత్సాహం మరల ఉప్పొంగెను. తన ముందు ఒక దేవుని అవతారుడు కూర్చొని ఉన్నాడు, ఇస్రాయీలీల భాషలో సంభాషిస్తున్నాడని అతడు గ్రహించెను. ఇంతలోనే నీవు ఏ ప్రాంతానికి చెందినవాడవు అని రసూలుల్లాహ్ సల్లల్లాము అలైహి వసల్లం అతనిని అడిగిరి. అతడు నైన్వా ప్రాంతవాసినని సమాధానం ఇవ్వగా, నైన్వా ప్రాంతానికి చెందిన ఒక సజ్జనుడు, నా వలే వారు కూడ ఒక దేవుని ప్రవక్త అయినా మత్తా కుమారుడైన యూనుస్ ప్రాంతవాసివా? అని అతడికి గుర్తుచేసి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇస్లాం సందేశమును వారికి అందించిరి. అద్దాస్ ఆశ్చర్యమంత కొంత సమయంలోనే విచిత్రములోకి, విచిత్రమంతయు విశ్వాసంలోకి కొన్ని క్షణాలలోనే మారిపోయింది. మరికొంత సమయంలోనే ఆ అపరిచిత సేవకుడు కన్నీరు నిండిన కళ్ళతోఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను కౌగిలించుకొని వారి (స) చేతులను, కాళ్ళను ముద్దు పెట్టుకోనసాగెను. " **(నబీయొంక సర్దార్: 40)**

పాఠకులారా! శ్రద్ధగా ఆలోచించండి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శరీరమంతయు రక్తంతో నిండి యున్నది. చాలా బాధలో ఉన్నారు. గాయాలతో బాధపడుచూ, అలసిపోయి, సొమ్మసిలిల్లపడిన, బలహీనముగా ఉన్నా కూడ వారు (స) అవకాశంను జారవిడుచు కోకుండా అద్దాస్‌కు ప్రచారం చేసి ముసల్మానుడిగా మార్చిరి. మరియు నరకపు అగ్ని నుండి కాపాడిరి.

హజ్రత్ ఆయిషా (రజి) ఒకమారు ప్రవక్త (స) ను ఇలా ప్రశ్నించిరి. మీపై ఒహద్ దినము కన్న కఠినమైన దినము ఏదైనా ఉందా?. (ఒహద్ యుద్ధములో హుజూర్ (స) శుభప్రదమైన దంతములు విరిగిపోయాయి, ముఖానికి కూడ గాయాలైనవి) అందుకు హుజూర్ (స) ఇలా తెల్పిరి: " ఆయిషా! మీ జాతిలో నేను చాలా ఇబ్బందులను ఎదుర్కొన్నాను గాని తాయిఫ్ ప్రయాణంలో అన్నింటి కంటే తీవ్ర కష్టాన్ని ఎదుర్కొన్నాను. ఇస్లాం సందేశమును అందించుటకు నేను తాయిఫ్ నగరానికి వెళ్ళాను. (మక్కా వారి కఠిన వైఖరి నుండి విముక్తి కల్గించి ఇస్లాం సందేశంను ప్రచారం చేసుకొనుటకు తగిన సహకారం అందించ మని కోరగా) వారు కూడ సహాయం అందించుటకు నిరాకరించిరి. ప్రజల కఠిన వైఖరికి బాధ పడుచూ అలసత్వం వలన ఎక్కడి వెళ్ళుచున్నానో తెలియని పరిస్థితులలో నేను తీవ్ర దు:ఖముతో తల దించుకొని కుర్నే సఅలిబ్ పర్వతముపు దరి చేరుటకు వెళ్ళు చుండగా ఒక మేఘం నాకు నీడ నిస్తుండటాన్ని చూసినాను. అప్పుడు పర్వతాల దైవదూత నన్ను పిలిచి నాకు సలామ్ చేసి ఇలా వేడుకొనెను. నేను పర్వతాల దేవదూతను, మీ ప్రభువు నన్ను మీ ఆజ్ఞా శిరసా వహించమని మీ దగ్గరకు పంపినాడు. ఓ ముహమ్మద్! (స) మీకేం కావాలి. నేను ఈ రెండు పర్వతాలను వారిపై పడవేయనా?. దయామయ ప్రవక్త (స) ఇలా సమాధానం ఇచ్చిరి. వద్దు వద్దు అలా చేయకుము. అల్లాహ్ తాలా వీరిలో నుండే అల్లాహ్‌ను ఆరాధించువారిని మరియు అతనికి మరెవ్వరిని సాటి కల్పించని ప్రజలకు పుట్టించునని నేను ఆశిస్తున్నాను."

పాఠకులారా! కొంచం ఆలోచించండి. పర్వతాల దేవదూతలు వచ్చి ఒకవేళ అనుమతించినచో తాయిఫ్‌కు ఇరువైపుల ఉన్న పర్వత శ్రేణులను వాటిపై పడవేసి వారిలో ఏ ఒక్కరు సజీవంగా ఉండకుండా శిక్షించెదనని విన్నవించగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏమని సమాధానం ఇచ్చారో చూడండి. " వద్దు వద్దు అలా చేయకుము. అల్లాహ్ తాలా వీరిలో నుండే అల్లాహ్‌ను ఆరాధించువారిని మరియు అతనికి మరెవ్వరిని సాటి కల్పించని ప్రజలకు పుట్టించునని నేను ఆశిస్తున్నాను." మానవ జాతి తమ సృష్టికర్తను గుర్తించాలని, ప్రపంచం నుండి అన్యారాధన కనుమరుగు కావాలని ఎంతటి తపనో ఉన్నదో వారి (స) సమాధానంలోనే మనకు కనిపిస్తుంది.

అల్లాహ్ తాలా మనందరికి ప్రచారం చేయు భాగ్యమును కల్పించుగాకా! (ఆమీన్).

హజ్రత్ హసన్ బిన్ అలీ రజియల్లాహ్ తాలా అనుహుమా ఇలా ఉల్లేఖించిరి: నేను మా మామ హింద్ బిన్ అబీ హాలను ఆం హజ్రత్ సల్లల్లాము అలైహి వసల్లంను సంభాషించు విధానంను గూర్చి తెలుపమని కోరినాను. అందుకు వారు ఇలా తెల్పిరి: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎల్లప్పుడు ఏదో ఒక తీవ్రమైన ఆలోచనలో ఉండేవారు. వారి తీవ్రమైన ఆలోచనల వలన వారు ప్రశాంతముగా కనిపించేవారు కాదు. వారు (స) అధికముగా మౌనంగానే ఉండేవారు. అనవసరముగా ఎలాంటి సంభాషణలు చేసేవారు కాదు. ఏదేని విషయమును గూర్చి మాట్లాడినచో పూర్తిగా వివరించి మాట్లాడేవారు. వారు సంక్షిప్తముగా మాట్లాడినను పూర్తి భావంతో, అర్థవంతముగా, ఎలాంటి అనవసరపు పదాలను ఉపయోగించకుండా మాట్లాడేవారు. అయినా కూడా ఆ సంభాషణలలో ఎలాంటి లోటుగాని, సంశయం గాని గోచరించేది కాదు. ఎవరిని కూడ అవమానించేవారు కాని, హేళన చేసేవారు కాని కాదు. చిన్న చిన్న అనుగ్రహాలకు కూడ పదే పదే కృతజ్ఞతలు తెలుపేవారు. కృతజ్ఞతభావం అధికముగా కనిపించేది. ఏ వస్తువును కూడ వృధా అని భావించేవారు కాదు. అధిక ప్రశంసలను ఇష్టపడేవారు కాదు. ఆహార పదార్థాలలో రుచికరమైనవి గాని చెదురకమైనవి గాని వచ్చినచో రుచికరమైనవాటిని అతిగా పొగిడేవారు కాదు, చెదువాటిని అతిగా తిరస్కరించే వారు కాదు. ఎల్లప్పుడు మధ్యమమును ఇష్టపడేవారు. ఏదేని ప్రాపంచిక విషయము వలన ఏనాడు కోపగించుకునే వారు కాదు, ఏనాడు చెడుగా భావించుకునే వారు కాదు. కాని ఒకవేళ సత్యమును అవమానించినచో, ఇతరుల హక్కును దొచుకున్నచో వారికి వచ్చే కోపంను ఎవరు కూడ తట్టుకునే వారు కాదు. వారికి వారి హక్కును చెల్లించనంత వరకు హుజూర్ (స) ప్రశాంతముగా ఉండేవారు కాదు. తమ కోసం ఏనాడు కోపగించుకునే వారు కాదు. తమకు జరిగిన అన్యాయంకు ఎవరి నుండి ప్రతికారం తీసుకోవాలని చూసేవారు కాదు. సంజ్ఞ చేసినచో పూర్తి చేతితో చేసేవారు, కేవలం వ్రేళ్ళతో చేసేవారు కాదు. వారు ఆశ్చర్యమును వ్యక్తపర్చు సమయంలో చేతిని త్రిపి ఉంచేవారు. ఏదేని విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోంటున్నప్పుడు వారి కుడిచేతి అరచేయి ఎడమ చేతి బోటనవ్రేలు ను గట్టిగా అదిమి పట్టుకునే వారు. అయిష్టమైన విషయమును చూసినచో ముఖము త్రిప్పుకునేవారు. సంతోష సమయంలో కన్నులను కొద్దిగా మూసేవారు. వారు అధికముగా నవ్వినను అది చిరునవ్వుగానే ఉండేది. అనగా గట్టిగా ఇతరులకు వినిపించే విధముగా నవ్వేవారు కాదు. వారు నవ్వుచున్నప్పుడు వారి (స) దంతాలు వర్షము కురుస్తున్న సమయంలో మేఘాలలో నుండి మంచు రాళ్ళు పడుచున్నట్లు కనిపించేవి.

**(షమాఇల్ తిర్మిజీ బాబ్ కైఫ కాన కలాము రసూలుల్లాహ్ సల్లల్లాము అలైహి వసల్లం)**

హజ్రత్ జాబిర్ బిన్ సమ్రా రజి యల్లాహు తాలా అనుహుమా ఇలా ఉల్లేఖించిరి: ఒక రాత్రి చంద్రుడు నిండుగా ప్రకాశించుచుండెను. అటు నుండి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం విచ్చేయుచుండిరి. ఆ సమయంలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎరుపు రంగు వస్త్రమును ధరించిరి. ఆ రాత్రి నేను కొంత సమయం ఆం హజ్రత్ సల్లల్లాము అలైహి వసల్లం యొక్క అందమును తిలకించేవాడిని, మరి కొంత సమయం ఆ నిండు చంద్రుని వెన్నల అందాన్ని తిలకించేవాడిని. నిండు చంద్రుడు కురిపిస్తున్న వెన్నల కన్న రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నా దృష్టిలో సౌందర్యవంతముగా కనిపించసాగిరి.

**(తిర్మజీ, అబువాబుల్ అదబ్).**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz